ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 13 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 22 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అంతరిక్షంలోకి తెలుగు కుర్రాడు!

బ్లూ ఆరిజన్ మిషన్ ద్వారా రోదసిలోకి వెళ్లనున్న గోపీచంద్



● 2లో

# ధర తగ్గిస్తే ఊరుకోం

**వ్యాపారులు కుమ్మక్కైతే కఠిన చర్యలు**

**మిల్లర్లు, ట్రేడర్ల లైసెన్స్ రద్దుతోపాటు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి**

**రైతులు ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తేవాలి**

**ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తకువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులను మోసం చేసే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై శుక్రవారం ఆయన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మారెట్ యార్డుల్లో తకువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల లైసెన్సులను రద్దు చేయాలని, కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశించారు. కొన్నిచోట్ల తేమ ఎకువగా ఉన్నదంటూ వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. రైతులు ధాన్యాన్ని కళ్లాల నుంచి నేరుగా కాకుండా ఒకటి రెండు రోజులు ఆరబెట్టి తీసుకొనిరావాలని కోరారు. ధాన్యం ఆరబెట్టేందుకు మారెట్ యార్డుల్లో తగిన ఏర్పాట్లుచేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరగకుండా చూడాలని ఆదేశించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్లు తమ పరిధిలోని మారెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిషరించాలని సూచించారు.

మిగతా 2లో..

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు..

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రెండు మూడు రోజుల కిందటి వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వగా.. ఇప్పుడు ఎండలు తగ్గుముఖం పట్టాయి. బుధవారం నుంచి వాతావరణం చల్లబడటం ప్రారంభించింది. బుధవారం రాత్రి చల్లటి గాలులు వీయగా, గురువారం కూడా అలాంటి వాతావరణమే కొనసాగింది. శుక్రవారం నాటికి రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. సగటున 2 డిగ్రీల నుంచి 5 డిగ్రీల వరకు తక్కువగా నమోదు కావడం గమనార్హం.

మిగతా 2లో..

## బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా

# మారేపల్లి సుధీర్ కుమార్



# నార్కో టెస్ట్‌కు రెడీ

**లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం**

**ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు**

**నాతోపాటు ముఖ్యమంత్రి రేవంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావాలి**

**భట్టి, పొంగులేటి, ఉత్తమ్ ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని సీఎం ఒప్పుకోవాలి**

**దేశంలోని ప్రతి ప్రతిపక్ష నాయకుడి ఫోన్ ట్యాపింగ్ అవుతున్నది**

**కావట్లేదని చెప్పే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా?**

**ట్యాపింగ్‌పై ఆధారాలుంటే కోర్టులో నిరూపించాలి: కేటీఆర్**

**ఫోన్ ట్యాపింగ్‌పై నీకు సత్తా ఉంటే, నీ ప్రభుత్వానికి**

**దమ్ముంటే ఆధారాలతో సహా కోర్టుముందు నిలబెట్టు.**

**తప్పు చేసినవాడిని శిక్షించు. ప్రభుత్వం నీది కదా? నిన్నెవడు ఆపుతున్నాడు?**



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. ఇందుకు అవసరమైతే నార్కో, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధంగా ఉన్నానని, తనపై నిత్యం ఆరోపణలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనతోపాటు లై డిటెక్టర్, నార్కో అనాలసిస్ పరీక్షకు రావాలని సవాల్ చేశారు. శుక్రవారం ఒక న్యూస్ చానల్ నిర్వహించిన 'క్రాస్‌ఫైర్' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గంలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు తన ఫోన్ ను, ఇతర ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. ట్యాప్ చేయడం లేదని చెప్పే దమ్ము, ధైర్యం

మిగతా 2లో..

# సిద్ధాంత పోరులో 'ఇండియా'దే విజయం

## తిరునల్వేలి ప్రచార సభలో రాహుల్

చెన్నై, ఏప్రిల్ 12: మతతత్వవాద పార్టీలకు, లౌకికవాద పార్టీలకు మధ్య సైద్ధాంతికపరమైన పోరే ఈ లోక్‌సభ ఎన్నికలని, ఇందులో ఇండియా కూటమి ఘనవిజయం సాధిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పెరియార్, సామాజిక న్యాయానికి – ప్రధాని మోదీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు మధ్య పోరాటంగా ఈ ఎన్నికలను రాహుల్ అభివర్ణించారు. తిరునల్వేలి పార్లమెంటు నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఏర్పాటు చేసిన సభలో రాహుల్ ప్రసంగించారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి శ్రీమంతులకు దేశంలోని ప్రధాన హార్బర్లు, విండ్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు అప్పగించడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోయారని రాహుల్ తెలిపారు. రైతుల రుణాలను మాఫీ చేయని మోదీ, తనకు అనుకూలంగా ఉన్న ప్రైవేటు సంస్థల యజమానులకు సంబంధించిన రూ.14 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని ఆరోపించారు. జీఎస్టీ వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు మూతపడ్డాయని వ్యాఖ్యానించారు. సీబీఐ, ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ తన జేబు సంస్థలుగా మార్చి ప్రత్యర్థుల గొంతు నొక్కేస్తోందన్నారు. నీట్ పరీక్ష పేదలకు వ్యతిరేకమైనదని, ఈ వ్యవహారాన్ని ఆయా రాష్ట్రప్రభుత్వాల నిర్ణయానికే వదిలేయడమే ఇండియా కూటమి లక్ష్యమన్నారు.



## మూడు రోజులు సిబిఐ

# కస్టడీకి కవిత



న్యూఢిల్లీ : సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు నేడు తిరస్కరించింది. ఆమె దాఖలు చేసిన రెండు పిటిషన్లనూ తోసిపుచ్చింది. అలాగే అయిదు రోజుల కస్టడీ కోరిన సిబిఐకు మూడు రోజులు అనుమతి ఇచ్చింది. . అంతకు ముందు లిక్కర్ స్కామ్ కేసులో కవితను సీబీఐ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచింది. అయితే కవితను ఐదు రోజుల కస్టడీకి సీబీఐ కోరింది. అయతే మూడు రోజులకు కస్టడీని కోర్టు పరిమితం చేసింది. ఈ సందర్భంగా కోర్టులో కవితపై సీబీఐ సంచలన ఆరోపణలు చేసింది. లిక్కర్ కేసులో కవిత కీలక సూత్రధారి అని తెలిపింది. విజయ్ నాయర్ తో పాటు పలువురితో కవిత లిక్కర్ స్కామ్ స్కెచ్ వేశారని ఆరోపించింది. ఢిల్లీ, హైదరాబాద్‌లో

మిగతా 2లో..

## నిజామాబాద్‌లో తనిఖీలు..

# ఏడు లక్షల పట్టివేత



● 2లో

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు భారీ కుట్ర

## కేంద్ర ప్రభుత్వంపై మంత్రి ఆతిశీ తీవ్ర ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఢిల్లీ క్యాబినెట్ మంత్రి ఆతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర చేస్తున్నదని అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రాజకీయ కుట్రతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, రానున్న రోజుల్లో కేంద్రం ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించనున్నట్టు




మిగతా 2లో..

# నార్కో టెస్ట్‌కు రెడీ

సీఎం రేవంత్‌రెడ్డికి లేదని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ప్రతిపక్ష నాయకుడి ఫోన్లను పెగాసెస్ సాఫ్ట్‌వేర్ ద్వారా కేంద్రం ట్యాప్ చేయిస్తున్నదని ఆరోపించారు. అలా చేయడం లేదనే దమ్ము, ధైర్యం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఉన్నదా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ హయాం నుంచే ట్యాపింగ్
నాడు ప్రధానిగా ఉన్న మన్మోహన్‌సింగ్ ఫోన్ ట్యాపింగ్‌పై మాట్లాడిన మాటలను టీవీ స్టూడియో వేదికగా కేటీఆర్ ప్రసారం చేశారు. 2010 మేలో నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వివరాలు వెల్లడించారు. 9 వేల కాల్స్, మెయిల్స్ 2013లో ఎలా ట్యాప్ చేశారో వివరించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభు త్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల ఫోన్లను టాప్ చేస్తున్నదని నాడు పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శంకర్‌రావు ఆరోపించారని గుర్తుచేశారు.

బహిరంగ సవాల్‌కు సిద్ధమేనా?
'ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదని నిరూపించుకునేందుకు గన్‌పార్క్ అయినా, మరేదై నా బహిరంగా వేదికమీదైనా నేను చర్చకు సి ద్ధం. మీరు లైడిటెక్టర్ పరీక్షను ఓపెన్‌గా లైవ్ టీవీలో పెట్టండి. అది వద్దనుకుంటే నార్కో అనాలసిస్ అయినా ఫర్వాలేదు. ఈ రెండు పరీక్షలకు మీరు ఎక్కడికి, ఎప్పుడు రమ్మంటే నేను సిద్ధం. నాకు ఏ ట్యాపింగ్‌తో సంబంధం లేదు. కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి, బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలముందు నా చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు ఏ పరీక్షకైనా సిద్ధం. మీరు సిద్ధమేనా?' అని కేటీఆర్ సవాల్ విసిరారు.

ఆధారాలుంటే కోర్టుకు ఇవ్వండి
'ప్రతి ప్రభుత్వంలో ఉన్న నిఘా వ్యవస్థలు సంఘ విద్రోహ శక్తులను నిరోధించడానికి ట్యాపింగ్ చేస్తుంటాయని, అయితే, ఇట్లాంటి వ్యవస్థను దుర్వినియోగం చేస్తే ఎవ్వరైనా శిక్షార్హులేనని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడకముందు ఎన్నో దుర్ఘటనలు జరిగాయని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్క ఘటనైనా జరిగిందా? అని ప్రశ్నించారు. ప్రతిరోజూ మీడియాకు లీకులు ఇస్తున్న లీకువీరుడికి ఈ అంశం మీద ప్రెస్‌మీట్ పెట్టే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ మీద ఒక్క అధికారిక ప్రకటనైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేస్తే.. ఎవరు, ఎలా, ఎప్పుడు చేశారో ఆధారాలతో సహా కోర్టులో చెప్పాలని పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఒకనాడు డీజీపీగా ఉన్నారని, ప్రస్తుత డీజీపీ రవిగుప్తా హోం సెక్రటరీగా పనిచేశారని, ఇప్పుడు ఇంటెలిజెన్స్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డి నాడు ఇంటెలిజెన్స్ డీజీగా పనిచేశారని, సజ్జనార్ ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేశారని, అయితే వీళ్లందరి పాత్ర కూడా ఉన్నదా? వీళ్లకేం తెలియకుండానే జరిగిందా? అని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌కు చెందిన ఒక సామాజికవర్గాన్ని బదనాం చేస్తున్నారని మండిపడ్డారు.

అందుకే లీగల్ నోటీసులు ఇచ్చా
తనకు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదని చెప్తుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి సొల్లు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఏ తప్పూ చేయని నేనెందుకు భయపడాలి? అందుకే వారికి లీగ ల్ నోటీసులు ఇచ్చా. పరువునష్టం దావా వేశా. బాధ్యతల్లో ఉ న్నవాళ్లు ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? నాకూ కుటుంబం ఉన్నది, పిల్లలు ఉన్నారు. తప్పు చేయలేదని చెప్పడానికి నిప్పుల మీద నడవాలా?' అని ప్రశ్నించారు. ఈ కేసులో నిజంగా ఆధారాలు ఉంటే రేవంత్‌రెడ్డి బయటపెట్టాలని, నిందితులను శిక్షించాలని పేర్కొన్నారు. ఎన్నిరోజులు ఇంకా ఈ దాగుడుమూతలు అని ప్రశ్నించారు. వందరోజుల్లో ఏ పనులు చేయలేదు, టాపిక్ డైవర్ష న్ కోసం ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుంటున్నారని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ చేయలేక, నీళ్లు, కరెంటు ఇచ్చే దమ్ములేక పీఆర్ స్టంట్‌లు చేస్తున్నారని మండిపడ్డారు.

డమ్మీ అభ్యర్థులను నిలబెడుతున్నారు
రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లడానికి బాటలు వేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కోసమే డమ్మీ అభ్యర్థులను నిలబెడుతున్నారని, వాటిలో మల్కాజిగిరి, సికింద్రాబాద్, కరీంనగర్ వంటి పలు నియోజకవర్గాలు ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ చాలా బలహీనంగా ఉన్నదని చెప్పారు. బీజేపీ ఓటు కోసం రాముడిని అడ్డం పెట్టుకుంటున్నదని విమర్శించారు. రాజకీయాల్లో కుల, మతాల ప్రభావం ఉండదని చెప్పారు.

మీ మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదా?
తన పాలనపై నమ్మకం లేని సీఎం రేవంత్‌రెడ్డి, తన మంత్రివర్గంలోని మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. 'రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గంలోని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి, ఉత్తమ్ ఫోన్లతోపాటు ప్రతిపక్షాల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారా? లేదా? అనేది లై డిటెక్టర్ టెస్టులో చెప్పాలి. ఆ ధైర్యం రేవంత్‌రెడ్డికి ఉన్నదా? లై డిటెక్టర్ టెస్టుకు నాతోపాటు కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి రావాలి. ముగ్గురం ఒకేచోట కూర్చుందాం. కడిగిన ముత్యంలా బయటికి వస్తా. నేనేం తప్పు చేయలేదు కాబట్టి, నాకు ఆ విశ్వాసం ఉన్నది. వారిద్దరికీ అదే విశ్వాసం ఉంటే వారు కూడా టెస్టు చేయించుకోవాలి' అని సవాల్ చేశారు.

9 ఎంపీ స్థానాలు గెలుస్తాం
పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ 9 నుంచి 12 ఎంపీ స్థానాలు కచ్చితంగా గెలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్ ఎజెండానే తెలంగాణ అని, తెలంగాణ చుట్టూనే తమ పార్టీ రాజకీయం ఉంటుందని స్పష్టంచేశారు. బీఆర్‌ఎస్ పార్టీ భవిష్యత్తులో కూడా భద్రంగా, బ్రహ్మాండంగా ఉంటుందని, తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని, అనేకమంది నాయకులను తయారుచేస్తారని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ గ్రామీణ ప్రాంతంలో బలంగా ఉన్నదని తెలిపారు.

## బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా
# మారేపల్లి సుధీర్ కుమార్

హైదరాబాద్ : బీఆర్‌ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఫైనల్ చేశారు. ఈ మేరకు కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికపై ఆ నియోజకవర్గం పరిధిలోని బీఆర్‌ఎస్ నాయకులతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సుధీర్ కుమార్ పేరును ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుధీర్ కుమార్ హన్మకొండ జడ్పీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, అధినేత కేసీఆర్‌తో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.

## నిజామాబాద్‌లో తనిఖీలు..
# ఏడు లక్షల పట్టివేత

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.7 లక్షల నగదుని పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింఘూనా వార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట రెడ్డి, నిజామాబాద్ పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో నాలుగో పట్టణ ఎస్సై సంజీవ్, ఏఎస్ఐ రామ కృష్ణ వారి సిబ్బంది రమేష్, అనిల్, మనోజ్ లు ఎల్లమ్మ గుట్ట వద్ద ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకెళుతున్న రూ.7 లక్షల ఏడు వేల రూపాయలను మోర దీపక్ అనే వ్యక్తి వద్ద నుండి స్వాధీనపరుచుకున్నారు.

ఈ సందర్భంగా టౌన్ సీఐ నరహరి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ అక్రమంగా డబ్బులు తరలించవద్దని పట్టణ ప్రజలకు సూచించారు. ఈ రూ.7 లక్షల ఏడు వేల రూపాయలు నిజామాబాద్ ట్రెజరీలో జమ చేసి గ్రీవెన్స్ కమిటీకి సమాచారం అందించినట్టు పట్టణ సీఐ నరహరి తెలిపారు.

# ధర తగ్గిస్తే ఊరుకోం

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను రాష్ట్రస్థాయిలో రోజూ పర్యవేక్షించాలని స్పష్టంచేశారు. తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో కొన్నిచోట్ల రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని, అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.

వచ్చే రెండు నెలలు కీలకం
పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఎకువ నీటిని సరఫరా చేస్తున్నా ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. భూగర్భ జల మట్టం పడిపోవడంతో ప్రజలు నల్లా నీటిపైనే ఆధారపడుతున్నారని, అందుకే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. సీఎస్ సారథ్యంలో మిషన్‌భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై రోజూ సమీక్ష జరపాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, సమస్యను పరిషరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చూడాలని, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్‌స్టోరేజీ నుంచి నీటిని తెచ్చుకోవాలని ఆదేశించారు. సింగూర్ నుంచి నీటి సరఫరాకు సన్నద్ధంగా ఉండాలని కోరారు. కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటకతో సంప్రదింపులు జరపాలని సూచించారు. హైదరాబాద్‌లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచినట్టు సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశపూర్వకంగా ఆటంకం కల్పించినవారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశించారు.

## డిమాండ్‌కు తగ్గట్టు తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలి : సీఎం రేవంత్ రెడ్డి



రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఎండల కారణంగా రాబోయే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన చెప్పారు. ఎక్కడైనా ఫిర్యాదు వచ్చినా వెంటనే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సీఎం సూచించారు.

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ%ా%. పెరిగిన అవసరాలకు సరిపోవటం లేదని, భూగర్భ జల మట్టం పడిపోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. తాగునీటి సరఫరాపై ఏ రోజుకారోజు తెలంగాణ సీఎస్ సారథ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలని సూచించారు.

– %ూాంజవతీఅంవఎవత్ –
%ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, అక్కడ సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా, డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్‌కు తరలించాలని, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు. ఇటు సింగూర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు.

కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం చెప్పారు. హైదరాబాద్ లో ఇటీవల కొందరు సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఈ సందర్భంగా సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు.

## మూడు రోజులు సిబిఐ
# కస్టడీకి కవిత

సమావేశాలు జరిపారని పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలం ప్రకారం.. ఎమ్మెల్సీ కవిత పాత్ర స్పష్టమమవుతోందని కోర్టుకు తెలిపింది.
రూ.100 కోట్లు సౌత్ గ్రూప్ నుంచి సమీకరించి ఆప్ నేతలకు కవిత అందించారని తెలిపింది. కవిత సూచనతోనే మాగుంట శ్రీనివాసులు రెడ్డి రూ.25 కోట్లు అందజేశారని పేర్కొంది. వాట్సాప్ చాట్‌లు ఈ విషయాలను ధృవీకరిస్తున్నాయని స్పష్టం చేసింది. వాట్సాప్ చాట్ ను కోర్టుకు అందజేశామని తెలిపింది. బుచ్చిబాబు స్టేట్ మెంట్ ప్రకారం కవితకు.. ఇండో స్పిరిట్ సంస్థలో 33 శాతం వాటా ఉందని తెలిపింది. కవిత పీఏ అశోక్ కౌశిక్ వాంగ్మూలం ప్రకారం.. అభిషేక్ బోయినపల్లి సూచన మేరకు భారీ మొత్తంలో డబ్బు ఆప్ నేతలకు అందించినట్టు తెలిపారు. ఈ విషయాలను చార్జిషీట్లలో పొందుపరిచామని సీబీఐ న్యాయవాది తెలిపారు.

ఇది ఇలా ఉంటే విచారణకు ముందు కోర్టు హాలులో కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన అరెస్ట్ అక్రమం, అన్యాయం అని అన్నారు. తనను అరెస్ట్ చేయబోయే విషయం రాత్రి 10:30 గంటలకు చెప్పారని అసహనం వ్యక్తం చేశారు. కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి కోర్టులో వాదనలు వినిపించారు. మాకెలాంటి సమాచారం ఇవ్వకుండానే సీబీఐ అరెస్ట్ చేసిందన్నారు. తన హక్కులను కాపాడాలని, అరెస్ట్ అక్రమం అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## అంతరిక్షంలోకి తెలుగు కుర్రాడు!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: మొట్టమొదటి సారిగా ఒక తెలుగు వ్యక్తి అంతరిక్షానికి వెళ్లనున్నాడు. విజయవాడలో పుట్టి పెరిగి అమెరికాలో నివాసముంటున్న గోపీచంద్ తోటకూర(30) ఈ రికార్డును లిఖించబోతున్నాడు. ఎన్ఎస్–25 మిషన్ పేరుతో చేపట్టనున్న అంతరిక్ష యాత్రకు ఆరుగురిని ఎంపిక చేసినట్టు బ్లూ ఆరిజిన్ సంస్థ ప్రకటించింది. ఇందులో గోపీచంద్ తోటకూర ఒకరు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్. కాగా, వీరి అంతరిక్ష యాత్రకు ఇంకా తేదీ ఖరారు కాలేదు.

ఎవరీ గోపీచంద్ తోటకూర ?
విజయవాడలో జన్మించిన గోపీచంద్ తోటకూర అమెరికాలో ఆరోనాటికల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. తర్వాత ఆయన కమర్షియల్ జెట్ పైలట్‌గా పని చేశారు. బుష్ ప్లేన్లు, ఏరోబాటిక్ ప్లేన్లు, సీప్లేన్లు, ట్కగ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లకు కూడా పైలట్‌గా వ్యవహరించారు. అట్లాంటాలో ప్రిజర్వ్ లైఫ్ కార్ప్ అనే ఒక వెల్‌నెస్ సెంటర్‌కు గోపీచంద్ సహ వ్యవస్థాపకుడిగా ఉన్నారు. కాగా, ఇంతకుముందు పలువురు భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులు అంతరిక్షయానం చేసినప్పటికీ వారంతా అమెరికా పౌరులు. గోపీచంద్ మాత్రం ఇప్పటికీ భారతీయ పౌరుడే. ఆయన వద్ద భారత పాస్‌పోర్టే ఉంది.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు భారీ కుట్ర

విశ్వసనీయంగా తెలుస్తున్నదని చెప్పారు. కానీ, అది అక్రమం, ప్రజా తీర్పునకు విరుద్ధమని పేర్కొన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించబోతున్నట్టు ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

ఢిల్లీలోని పలు విభాగాల్లో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ గత కొన్ని నెలలుగా ఒక్క సీనియర్ ఐఏఎస్ అధికారిని కూడా నియమించలేదని, ఉన్నతాధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సాకుగా చూపుతూ మంత్రుల సమావేశాలకు హాజరు కావడం లేదని ఆతిశీ వివరించారు. దీనిపై బీజేపీ ఘాటుగా స్పందించింది. మొత్తం 70 సీట్లున్న ఢిల్లీ శాసనసభలో 62 మంది ఎమ్మెల్యేలను కలిగి ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీని రాష్ట్రపతి పాలన భయం వెంటాడుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ఢిల్లీ బీజేపీ శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ పేర్కొంటూ.. ఆతిశీ రోజుకో కొత్త కథ అల్లుతున్నారని విమర్శించారు. మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు..

కాగా, రాష్ట్రంలో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అలాగే మరత్వాడ నుంచి మధ్య మహారాష్ట్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. ఇది సముద్ర మట్టం నుంచి సగటున 1.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమైందని వాతావరణ శాఖ వివరించింది. ఈ నేపథ్యంలోనే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించింది. దీని ప్రభావంతోనే రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఒకట్రెండు చోట్ల మోస్తరు వర్షాలు కూడా కురవచ్చని సూచించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వివరించింది.

రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. అలాగే ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాలకు ఆరెంజ్‌తో పాటు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌కు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది.

## రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం

హైదరాబాద్, ఏప్రిల్ 12 : ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. కొన్నిరోజులపాటు వరుసగా భారీగా నమోదవుతూ వస్తున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పతనమయ్యాయి. వడగాడ్పుల తీవ్రత సైతం తగ్గడంతో ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. బుధ, గురువారాల్లో వాతావరణం చల్లబడింది. రాత్రి చల్లటి గాలులు వీశాయి. శుక్రవారం నాటికి గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి.



# పొన్నం... మీ పార్టీ మాట తప్పినందుకు గాంధీభవన్ వద్ద దీక్ష చేయ్

**కేసీఆర్ 10 ఏళ్లపాటు అరిగోసప పెట్టినందుకు తెలంగాణ భవన్ వద్ద దీక్ష చేయ్...**

**80 కోట్ల మంది పేదలకు మోదీ అన్నం పెడుతున్నందుకు.. కరోనా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా?**

**కేసీఆర్ పాలనలో అన్న వర్గాలను దగా చేసినప్పుడు ఒక్కనాడు కూడా దీక్ష ఎందుకు చేయలేదు?**

**వడ్ల కుప్పలపై రైతులు గుండెపగలి చస్తుంటే... ఎందుకు దీక్ష చేయలేదు పొన్నం....**

**వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన తరువాతే కొనుగోలు చేయాల్సిందే తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస ధరకు వడ్లను కొంటారా? లేదా?**

**పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు?**

**వడ్ల కొనుగోలుపై ప్రభుత్వం ఎందుకు సమీక్ష జరపడం లేదు?**

**బీఆర్ఎస్ పాలనలో వడ్ల కొనుగోలుపై అరిగోస పడ్డ రైతులకు అండగా నిలిచింది మేమే**

**ప్రధాని అభ్యర్థి తెలియని కూటమికి ఎలా ఓటేస్తారు?**

**నిధులు తెచ్చి అభివృద్ధి నేను చేస్తుంటే... మీరు ప్రచారం చేసుకుంటారా?**

**అభ్యర్థే దొరకని కాంగ్రెస్, అపర మేధావి కలిసి నన్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారు**

**మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ లపై విరుచుకుపడ్డ బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

నరేంద్రమోదీ 10 ఏళ్ల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ... ఈనెల 14న కరీంనగర్ లో దీక్ష చేస్తానంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో స్పందించారు. "మోదీ పదేళ్ల పాలనకు నిరసనగా దీక్ష చేస్తారా... ఎందుకు? కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా? దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా ఏళ్ల తరబడి బియ్యం ఇస్తున్నందుకు దీక్ష చేస్తున్నారా? కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.12 వేల నిధులిస్తున్నందుకు దీక్ష చేస్తున్నరా? గ్రామాల అభివృద్ధికి నిధులిస్తున్నందుకు దీక్ష చేస్తారా? ఉజ్వల పథకం కింద ప్రజలకు ఉచితంగా సిలిండర్ ఇచ్చి సబ్సిడీ ఇస్తున్నందుకు దీక్ష చేస్తున్నారా?... ఏడాదిలో ఏకంగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసినందుకు దీక్ష చేస్తారా?... అయోధ్యలో రామాలయం కట్టినందుకు దీక్ష చేస్తారా? 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేసినందుకు నిరసనగా దీక్ష చేస్తారా... ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి మస్లిం మహిళలకు స్వేచ్ఛను ప్రసాదించినందుకు, పౌర సత్వ చట్ట సవరణ చేసినందుకు దీక్ష చేస్తారా? దేనికి దీక్ష చేస్తారో పొన్నం చెప్పాలి"అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ లో అభ్యర్థే కరువయ్యారని... చేతగాని కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో తాను ఎంపీగా ఏమీ చేయలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు కలిసి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు... పోతారం మాజీ సర్పంచులు జలంధర్, రాజయ్య, ఆలయ ఛైర్మన్ అశోక్ తదితరులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారితోపాటు స్థానిక బీజేపీ నేతలతో కలిసి కథలాపూర్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. అక్కడున్న సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు... అనంతరం మీడియాతో మాట్లాడారు.. ఏమన్నారంటే.... రాష్ట్రంలో రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ పాలన వచ్చినా రైతుల పరిస్థితుల్లో మార్పు లేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 12 రోజులవుతున్నా ఎక్కడా కొనుగోళ్లు ప్రారంభించలేదు. అకాల వర్షాలు, ప్రక్రుతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండించడం ఒక ఎత్తయితే... పండించిన పంటను అమ్ముకోవడం తలకు మించిన భారంగా మారింది. కొనుగోలు కేంద్రాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. వడ్లు కొంటారా? లేదో తెలియదు.. వడ్లను కొనుగోలు కేంద్రాలవద్ద పోసి రోజుల తరబడి పడిగాపులు పడుతున్నా పట్టించుకోరు... ఇన్ పుట్ సబ్సిడీకి దిక్కు లేదు. తాలు, తరుగు, తేమ లేకుండద వడ్లు కొంటామని, వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ ఆ ఊసే లేదు...తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇవ్వడంతోపాటు 500 బోనస్ ఇచ్చిన తరువాతే వడ్లను కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రానికి వడ్లను తీసుకొచ్చాక... ఆ తరువాత పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలి. వర్షాలతో వడ్లు తడిసినా బాధ్యత సర్కార్ తీసుకోవాలి. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాల్సిందే. బీఆర్ఎస్ పాలనలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడితే వారికి అండగా నిలిచి పోరాడింది బీజేపీయే. ఈసారి కూడా రైతులకు అండగా ఉంటాం.. వారి పక్షాన ప్రభుత్వంపై పోరాడతాం...6 గ్యారంటీలను అమలు చేయకపోవడంవల్ల ప్రజలు గ్రామాల్లో ప్రశ్నిస్తున్నరు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జనంలో తిరగలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం మాత్రం సిగ్గు లేకుండా 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా దుష్ప్రచారం చేస్తోంది. కర్నాటకలో 6 గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చారు. కర్నాటక పేరు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఇక్కడి ప్రజలను దగా చేశారు... ఇప్పుడు రెండు రాష్ట్రాల పేరు చెప్పి కేంద్రంలోకి అధికారంలోకి వచ్చి దేశ ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తోంది... ప్రజలు కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని కోరుతున్నా....ఈ దేశ ప్రజంలంతా మోదీ నాయకత్వంలోనే సురక్షితంగా ఉన్నారు. తెలంగాణకు మోదీయే శ్రీరామరక్ష. ఐఎన్డీఐ కూటమి కుక్కలు చింపిన విస్తరి. అసలు ఆ కూటమి తరపున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పే ధైర్యం కూడా లేదు... ప్రధాని అభ్యర్థి తెలియని పార్టీకి ఓటేస్తారా?కరీంనగర్ లో ఈనెల 14న పొన్నం ప్రభాకర్ దీక్ష చేస్తానంటూ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.... ఆయన గత పదేళ్లుగా ఏం చేస్తుండు? మోదీగారు పదేళ్లు పాలిస్తుంటే... ఇప్పుడు చేస్తాడా? అట్లయితే.. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ప్రజలు అరిగోస పడ్డరు.. మీకు దమ్ముంటే తెలంగాణ భవన్ వద్దకు పోయి దీక్ష చేయమనండి. 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా గాంధీభవన్ ఎదుట ధర్నా చేయమనండి. అప్పుడైనా ఆ పార్టీకి జ్ఞానోదయం అవుతుందేమో....బీజేపీకి నిరసనగా ఎందుకు దీక్ష చేస్తారు? కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా? దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా ఏళ్ల తరబడి బియ్యం ఇస్తున్నందుకు దీక్ష చేస్తున్నారా? కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.12 వేల నిధులిస్తున్నందుకు దీక్ష చేస్తున్నరా? గ్రామాల అభివృద్ధికి నిధులిస్తున్నందుకు దీక్ష చేస్తారా? ఉజ్వల పథకం కింద ప్రజలకు ఉచితంగా సిలిండర్ ఇచ్చి సబ్సిడీ ఇస్తున్నందుకు దీక్ష చేస్తున్నారా?... ఏడాదిలో ఏకంగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసినందుకు దీక్ష చేస్తారా?... అయోధ్యలో రామాలయం కట్టినందుకు దీక్ష చేస్తారా? 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేసినందుకు నిరసనగా దీక్ష చేస్తారా... ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి మస్లిం మహిళలకు స్వేచ్ఛను ప్రసాదించినందుకు, పౌర సత్వ చట్ట సవరణ చేసినందుకు దీక్ష చేస్తారా?... సిగ్గుండాలే... అసలు కరీంనగర్ లో ఎంపీగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థే కరువయ్యారు. ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి నన్ను ఓడగట్టేందుకు కుట్రలు చేస్తున్నారు...ఈ మధ్య బీఆర్ఎస్ అభ్యర్థి, అపరమేధావి(వినోద్ కుమార్ ను ఉద్దేశించి) కరీంనగర్ పార్లమెంట్ ను తానే అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నడు... ఐదేళ్లుగా నేను ఎంపీగా ఉన్నా... నా హయంలోనే కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు 4 లేన్ విస్తరణ పనుల కోసం వేల కోట్ల నిధులు నేను తీసుకొచ్చా. మోదీతో పనులకు శ్రీకారం చుట్టిన. కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణం కోసం సేతు బంధన్ కింద నిధులు నేనే తీసుకొచ్చిన పనులు ప్రారంభించినం... మరి మీరు చేసిందేమిటి... నిధులు తెచ్చింది నేను.. పనులు చేసింది నేను... మీరు చేశానని చెప్పుకోవడానికి సిగ్గు లేదా? ఎప్పుడు వచ్చామన్నది కాదు.. బుల్లెట్ దిగిందా? లేదా? అన్నదే ముఖ్యం. పని జరిగిందా? నిధులు తీసుకొచ్చామా? లేదా? ప్రజలకు మంచి జరిగిందా..లేదా? అన్నదే ముఖ్యం.... మీరెన్ని కుట్రలు చేసినా.. బండి సంజయ్ గెలుపు ఆపలేరు..

# ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై హైకోర్టులో పిటిషన్ దాఖలు

**- ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారని**

**- హైకోర్టులో వేరువేరుగా పిటిషన్ లు వేసిన వినయ్ రెడ్డి, జీవన్ రెడ్డి**



**ఆర్మూర్, ఏప్రిల్ 12: (అక్షరం న్యూస్)**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శాసనసభ ఎన్నికలలో ఎన్నికల అధికారులకు నామినేషన్ల సమయంలో ఇచ్చిన అఫిడవిట్ లో పూర్తి సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ తరపున పోటీ చేసిన ఆశన్నగారి జీవన్ రెడ్డి లు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. 2023 డిసెంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆర్మూర్ నియోజకవర్గ నుంచి బిజెపి తరపున పైడి రాకేష్ రెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండవ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మూడవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నిలిచారు. ఎన్నికల నామినేషన్ లో దాఖలు చేసిన అఫిడవిట్ లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని వినయ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాకేష్ రెడ్డి దాఖలు చేసిన అఫిడవిట్ లో ఆస్తుల విలువను తక్కువ చేసి చూపించారని, హైదరాబాద్ లోని వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన గోడౌన్ గురించి అఫీడవిట్ లో ప్రస్తావించలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి హైకోర్టులో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై మరో పిటిషన్ వేశారు. ఎన్నికల అధికారులకు ఇచ్చిన అఫిడవిట్ లో కేసుల విషయం పేర్కొనలేదని జీవన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై పోటీ చేసి ఓటమి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు వినయ్ రెడ్డి, జీవన్ రెడ్డి లు వేరువేరుగా హైకోర్టులో పిటిషన్ వేయడం ఆసక్తికరంగా మారింది. ఈ పిటిషన్ లు ప్రస్తుతం హైకోర్టు విచారణ లో ఉన్నాయి.

## ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్**



**ఉప్పల్ ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికల సమయం 31 రోజులే ఉండడంతో అధికారులు పనులను వేగవంతం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 508 కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీప్యాట్లను ఆన్ లైన్ ద్వారా కేటాయించినట్లుగా వెల్లడించారు. ఎలాంటి తప్పులు జరగకుండా అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి పార్టీ వారు పాటించాలని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసీ సూచించిన విధంగానే నడుచుకోవాలని కోరారు

# ప్రజాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-కాంగ్రెస్ గెలిస్తే రైతులకు మేలు జరుగుతుంది**

**-ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

**కోరుట్ల ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

ప్రజాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జీఎస్ గార్డెన్ లో నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు, నాయకులు కృష్ణారావు ల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే జగిత్యాల ఇంచార్జ్ అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ జీవన్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. 6 గ్యారెంటీల హామీల్లో పలు హామీలను అమలు చేస్తూ మిగిలిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. నియోజకవర్గంలో లక్ష మెజార్టీతో ఎంపీగా జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పనిచేసే తత్వం ఉన్న వారికే పట్టం కట్టాలన్నారు.బీఆర్ఎస్ పోటీలో వెనుకబడిందని, పార్టీ చేస్తున్న అరాచకాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నుండి నాయకులు బయటకు వస్తున్నారన్నారు. పార్టీలోకి కొత్తవాళ్ళు వచ్చినా పాత వాళ్లకు ఇచ్చే గౌరవం తగ్గదన్నారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ కవిత, అరవింద్ లు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని దొంగ హామీలు ఇచ్చారని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే గా పోటీ చేసిన అరవింద్ వ్యక్తిత్వాన్ని ఆ పార్టీ నాయకులే ద్వేషిస్తున్నారన్నారు. జన్ ధన్ ద్వారా ఖాతాల్లో డబ్బులు వేస్తామని నేటికీ వేయలేదన్నారు. 10 సంవత్సరాల తరువాత ప్రజలు మార్పు కోరతారు కాబట్టి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందన్నారు. కేంద్రంలో 10 ఏళ్ళు బీజేపీ అధికారంలో ఉండి కూడా పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేయలేదన్నారు. ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు చేసిన మేలు ఏంటో అరవింద్ చెప్పాలన్నారు. దేవాదాయశాఖ మంత్రిగా రత్నాకర్ రావు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల అభివృద్ధికి రత్నాకర్ రావు తో కలిసి పోటీ పడ్డానని, వ్యవసాయ కళాశాల తరలించాలనే ఆలోచన వచ్చినపుడు అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డితో రత్నాకర్ రావు ఫోన్లో మాట్లాడి తరలింపును ఆపారని, ఇందిరమ్మ ఇళ్లను ఇల్లు లేని పేదవారికి అందించిన ఘనత రత్నాకర్ రావు కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ గెలిచిన తరువాత ఫిల్టర్ బెడ్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి అర్థాంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేస్తామన్నారు. రైతులకు కనీస మద్దతు ధరను ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. వరికి 450రూ. ఉన్న మద్దతు ధర ప్రస్తుతం మూడు రెట్లు పెరిగిందని, వచ్చే ఖరీఫ్ సీజన్ లో రూ. 500 బోనస్ అందించే విదంగా కృషి చేస్తామన్నారు. ఉచిత రవాణా సౌకర్యంతో మహిళల విద్యను ప్రోత్సహిస్తున్నామని, దేశంలో ఉచిత విద్యుత్ వినియోగం కాంగ్రెస్ తోనే సాధ్యమైందని అన్నారు. బీజేపీ పాలనలో 10 సంవత్సరాలు గడుస్తున్న కనీస మద్దతు ధర లేదన్నారు. యూరియా, రసాయనాల ధరలు పెరిగాయన్నారు. కాంగ్రెస్ గెలిచాకా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. చక్కెర కర్మాగారాలను పున ప్రారంభిస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, కొమొరెడ్డి కరంచంద్, పూదరి నర్సాగౌడ్, కల్వకుంట్ల సుజిత్ రావు, జలపతి రెడ్డి, కోరుట్ల పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు అక్బర్, సోగ్రాభి, తోట గంగాధర్, ఎంబెరి నాగభూషణం, గడ్డం వెంకటేష్ గౌడ్, పుప్పాల ప్రభాకర్, నయీమ్, ఎలిశెట్టి భూంరెడ్డి, సంగ లింగం, చేపూరి



కృష్ణారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, చెదలు సత్యనారాయణ, నేమూరి భూమయ్య, లింబద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**



**మంచిర్యాల ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గంజాయికి బానిసలుగా మారి యువతతమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను మోసం చేసిన యువకుడపై ఫోక్సో కేసు నమోదు

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మైనర్ వివాహం..**

**నిజామాబాద్ (అక్షరం న్యూస్)**

ఎడపల్లి మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను యువకుడు మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ కు చెందిన యువకుడికి అప్పటికే వివాహం అయ్యి, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని దాచిపెట్టి తాజాగా ఓ మైనర్ బాలిక (16) కు ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. అనంతరం బాలికను రహస్యంగా ప్రేమ వివాహం చేసుకున్నాడు. తీరా తాను మోసపోయానని గుర్తించిన బాధితురాలు, వారి సంబంధీకులు పోలీసులను ఆశ్రయించారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని ఫోక్సో కేసు నమోదు చేశారు

# 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయండి : ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం 2 లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2, 3, 4 పోస్టులు పెంచాలని, టీచర్ పోస్టులను 25వేలకు పెంచాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి విద్యానగర్ బీసీ భవన్ వరకు శుక్రవారం నిరుద్యోగులు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. గ్రూప్ 1 సర్వీస్ కింద 503 పోస్టులు ప్రకటించారని, కానీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా పోస్టులు కరెక్టుగా లెక్కిస్తే 1600కు, గ్రూప్ 2 సర్వీస్ కింద 2200, గ్రూప్3 కింద 3వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని వివరించారు. గ్రూప్ 4 కింద 25వేల వరకు పోస్టులు ఉన్నాయని తెలిపారు. సత్వరమే ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బెల్ట్‌షాపులపై మహిళల కన్నెర్ర..

## మద్యం బాటిళ్ల ధ్వంసం

ఆదిలాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో పల్సి(బీ), కోసాయి గ్రామాల్లో బెల్ట్ షాపులు, కల్లు బట్టీలపై మహిళలు దాడి చేశారు. అక్రమంగా విక్రయిస్తున్న మద్యం, దేశీదారు, కల్తీ కల్లు బాటిళ్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఆవేదనను వెల్లగక్కారు.
ఇప్పటికే నీళ్లు అందక పంటలన్నీ ఎండిపోయి పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని సతమవుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లోని యువకులు, రైతులు మద్యానికి బానిసలు అవుతుండటంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని వాపోయారు. విచ్చల విడిగా బెల్ట్‌షాపులను నిర్వహించడంతో ఈ పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ బెల్ట్‌షాపులు నిర్వహిస్తే ఇళ్లపై సైతం దాడులు చేస్తామంటూ నిర్వాహకులను హెచ్చరించారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి బెల్ట్ షాపులను మూసి వేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఆందోళన చేపట్టిన ఆదివాసీ మహిళలను పలు ప్రజా సంఘాల నాయకులు అభినందించారు.

# పార్లమెంటులో తెలంగాణ ప్రజల వాణి వినిపించగలిగేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.

ఖమ్మం, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ నాగేశ్వరరావు ను మళ్ళీ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య ,ఎంపి వద్దిరాజు రవి చంద్ర కోరారు పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మండల కేంద్రంలోని వి.యం సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. మంచి సంప్రదాయాలు విలువలతో నాడు రాజకీయం చేస్తే నేడు విరుద్ధంగా పరిపాలన సాగుతుందని పరస్పరం గౌరవించుకొనే పరిస్థితులకు భిన్నంగా నేడు రాజకీయాలు ఉన్నాయని అన్నారు నాటి ప్రభుత్వములో ఏ పథకంలో రాజకీయ వివక్షతో ఆపలేదని గుర్తుచేశారు. ధాన్యం బస్తాలపై 500 రూపాయల బోనస్ ను ఎగ్గొట్టడానికే ధాన్యం కొనుగోలుపై సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలం వెళ్ళబుచుతుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు 6 గ్యారంటీలను ఇవ్వని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేనీ అలేఖ్య జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు కనగాల వెంకట్రావు కోటగిరి సుధాకర్ బాబు లక్కినేని వినీల్ పసుమర్తి వెంకటేశ్వరరావు చెక్కిలాల లక్ష్మణ్ రావు మందడపు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# మాట తప్పిన రేవంత్ కు ప్రజలే బుద్ది చెబుతారు : హరీశ్ రావు..



కరీంనగర్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. "గత ఎన్నికల్లో బీజేపీ భావోద్వేగాలు రెచ్చగొట్టడం వల్లే బండి సంజయ్ గెలిచాడు. ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిందేమీ లేదు. వినోదన్న ఓడిపోయినా కరీంనగర్ అభివృద్ధి కోసం పనిచేశారు" అని అన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని హరీశ్ రావు అన్నారు. మంచినీరు సరిగా రావడం లేదు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని, బాండ్ పేపర్లు రాసి మరీ మోసం చేశారని విమర్శించారు. మాట తప్పిన రేవంత్ రెడ్డీకి ఎంపీ ఎన్నికల్లో ప్రజలు చురుకు పెడతారని హరీశ్ రావు అన్నారు. సొల్లు మాటలు తప్ప కాంగ్రెస్ లీడర్లు ఒక్క మంచి మాటన్నా చెబుతున్నారా%%% కేసీఆర్ చెడ్డి ఊడగొడుతా అంటున్నాడు రేవంత్. నువు చెడ్డి గ్యాంగ్ వెంట తిరిగినవా రేవంత్? ఇది ముఖ్యమంత్రి మాట్లాడే భాషనా?" అని హరీశ్ రావు మండిపడ్డారు.

# అభద్రతా భావంలో కూరుకుపోయిన రేవంత్ రెడ్డి : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కాంగ్రెస్‌లో, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికి అభద్రతా భావం కలుగుతున్నదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్రకార్యాలయంలో వారికి లక్ష్మణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కె.లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు.వందరోజుల పాలనను రెఫరెండంగా భావించి ఓటు వేయాలని సీఎం గతంలో అనేక సార్లు చెప్పారని కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. ఆరు గ్యారంటీల అమలుపై ఇప్పుడు ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత చూసి కాంగ్రెస్ మాట మారుస్తున్నదని విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే అన్ని గ్యారంటీలు నెరవేరుతాయని చెబుతున్నారని అన్నారు. ఇది బోడి గుండుకు మోకాలికు ముడిపెట్టడమేనని ఎద్దేవా చేశారు. ప్రజల వ్యతిరేకతను దారి మళ్లించేందుకు తనపై కుట్ర జరుగుతున్నదంటూ సీఎం రేవంత్ రెడ్డి సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ పార్లమెంట్‌లో తమ అభ్యర్థి మాధవీలత ముచ్చెమటలు పట్టిస్తున్నదని, అందుకే ఓవైసీని గెలిపించడానికి కాంగ్రెస్ సిద్ధమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే పొసగడం లేదని, గతంలో మాటల తూటాలు పేల్చే రేవంత్ రెడ్డి ఇప్పుడు సానుభూతి మాటలు మాట్లాడటమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలని తాము కోరుకోవడం లేదని, అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే అధికారమని స్పష్టం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణను బాధ్యతగా గుర్తించాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- ప్రజా చైతన్యమే రాజ్యాంగానికి రక్ష : ప్రొఫెసర్ కాశీం





గద్వాల, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

ప్రజాస్వామ్య వ్యవస్థకు తలమానికంగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం పౌరులు తమ కనీస బాధ్యతగా గుర్తించాలని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ ఆలోచన పండుగ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు దేశంలో పాలన సాగించిన వారు.. 400 లోక్‌సభ సీట్లు అప్పగిస్తే రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే మార్చివేస్తామని బాహాటంగా చేస్తున్న ప్రకటనలను విద్యావంతులు, మేధావులు ఆశామాషిగా తీసుకోవద్దన్నారు. రాజ్యాంగ రక్షణతోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. దేశంలోని అన్ని వర్గాల వారికి న్యాయం కల్పించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. నిరంకుశ పాలకుల వైఖరితో ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం స్వయం పరిపాలనలో అన్నివర్గాల వారికి సమాన న్యాయం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటైన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమన్నారు. రాజ్యాంగం కల్పించిన అవకాశం ద్వారానే అన్ని రకాల హక్కులను అనుభవిస్తున్న వారు.. అదే రాజ్యాంగాన్ని ధిక్కరించే రీతిలో వ్యవహరిస్తుండటాన్ని ప్రజలు నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రజల అవసరాలు, కాలానుగుణంగా శాసనాలు చేసుకునే వెసులుబాటు ఉన్న మన రాజ్యాంగాన్ని 75 ఏళ్ల కాలంలో 102 సార్లకు పైగా సవరించారని గుర్తు చేశారు. ప్రజాభ్యుదయం కోసం వినియోగించాల్సిన రాజ్యాంగాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం పాలకులు బలిపెట్టడం గర్హనీయమన్నారు. ఇలాంటి వారికి ప్రజలు సరైన రీతిలో, సరైన సమయంలో రాజ్యాంగబద్ధంగా దక్కిన హక్కు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. అంతకు ముందు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి సభాస్థలి వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన యువజన సంఘం నాయకులు, రాష్ట్ర కమిటీ పదాధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెగ తినేశారు.

## రంజాన్ మాసంలో దేశంలో 60 లక్షల బిర్యానీ ఆర్డర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)



నెలరోజుల్లో..
రంజాన్ మాసంలో మార్చి 12 నుంచి ఏప్రిల్ 8 తేదీల మధ్యలో ఆర్డర్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగీ సమీక్షించింది. ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ఈ మాసంలో బిర్యానీతోపాటు హలీంలోనూ హైదరాబాద్ రికార్డును సొంతం చేసుకున్నది. 5.3 లక్షలు హలీం ఆర్డర్లు డెలివరీ చేశామని వివరించింది. ఇఫ్తార్ సమయాల్లో (సాయంత్రం 5:30–7 గంటల మధ్యలో) 34 శాతం ఇఫ్తార్ ఆర్డర్స్ పెరిగాయని పేర్కొన్నది. ముఖ్యంగా చికెన్ బిర్యానీ, మటన్ హలీం, సమోస, ఫలుదా, ఖీర్ టాప్ ప్లేస్‌లో ఉన్నాయని తెలిపింది. దేశవ్యాప్తంగా 60 లక్షల ప్లేట్ల బిర్యానీ ఆర్డర్లు డెలివరీ చేసినట్టు స్విగ్గీ తెలిపింది. మిగతా నెలలతో పోలిస్తే రంజాన్ మాసంలో 15 శాతం అమ్మకాలు పెరిగాయని వివరించింది. హలీం ఆర్డర్లలో 1454.88 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించింది. దీని తర్వాత స్థానంలో ఫిర్నీ ఆర్డర్లలో 80.97 శాతం, మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫలుదా 57.93 శాతం, డేట్స్ 48.40 శాతం ఆర్డర్లు పెరిగాయని స్విగ్గీ వివరించింది. ఉపవాస దీక్ష విరమణకు నగరవాసులు అధికంగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ల మీదనే ఆధారపడినట్టు తెలిపింది. దేశంలో ఆన్‌లైన్ ఆర్డర్లలో ముంబై, కోల్‌కతా, లక్నో, భోపాల్ తదితర నగరాల్లోనూ ఆర్డర్స్ అత్యధికంగా వచ్చాయని వివరించింది.

హైదరాబాద్ బిర్యానీ అంటే ప్రపంచంలోనే ఫేమస్. ఇతర దేశాల ప్రముఖులు, పర్యాటకులు ఎవరు వచ్చినా ఇక్కడి బిర్యానీని టేస్ట్ చేయకుండా వెళ్లరంటే దాని రుచి ఎంత అద్భుతంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మామూలు రోజుల్లోనే హైదరాబాద్? బిర్యానీకి యమ గిరాకీ ఉంటుంది. ఇక రంజాన్? మాసం వచ్చిందంటే బిర్యానీతో పాటు హలీమ్‌కు భారీ డిమాండ్ ఉంటుంది. ఈ రంజాన్‌కు హైదరాబాద్ ప్రజలు బిర్యానీని తెగతినేశారు. పోటీ పడి ఆర్డర్లు చేశారు. దేశంలోనే 10 లక్షల బిర్యానీ ఆర్డర్లతో హైదరాబాద్ టాప్ ప్లేస్ దక్కించుకున్నది.



# మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి





మెదక్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ గడ్డపై తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేయబోతున్నాం అని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ,మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు.మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథాలను పటాన్ చెరు మండలం రుద్రారం గణేష్ దేవస్థానం వద్ద మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూఈ మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ ను కాంగ్రెస్ పార్టీ ఛాలెంజ్ గా తీసుకున్నదని తెలిపారు.
మాజీ సీఎం కేసీఆర్,హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ఈ మెదక్ సెగ్మెంట్ లో ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ సత్తాను చూపించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కష్టపడాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది అని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి నిరూపించాలి అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించే బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు.ఎంపీ ప్రాతినిధ్యం తప్పనిసరని,ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నాం అని అన్నారు
మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి,అభ్యర్థి నీలం మధును గెలుపునకు కృషి చేయాలన్నారు. రేపటి నుండి ప్రచారం ముమ్మరం కానుందని, ఎన్నికలలో విజయకేతనం ఎగురవేసి, సంబురాలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి సురేఖ కార్యకర్తలకు సూచించారు.

**కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్యే పోటీ.**

**మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..**

ఈ ఎంపీ ఎన్నికలలో మెదక్ పార్లమెంటు పరిధిలో బిఆర్ఎస్ కాంగ్రెస్కు మధ్య పోటీ ఉంటుందని,ఇంకో పార్టీ పేరు కూడా తీయవద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎమోషన్లకు పోయి ఆ పార్టీ వ్యక్తిని గిల్ల వద్దని కార్యకర్తలకు సూచించారు.బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని,అతని గెలుపు ఎంతో అవసరమని అన్నారు.ఇందుకోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ అడ్డా మెదక్**

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీలో బీసీకి అరుదైన అవకాశం దక్కిందని,మిగతా అభ్యర్థులు ఇద్దరు కూడా అగ్రవర్ణ కులాలకు చెందిన వారేనని పేర్కొన్నారు.ఇందిరా ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ మెదక్ సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు.ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మైనంపల్లి హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు,జిల్లా కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్, మునిసిపల్,పట్టణ,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# సెల్ ఫోన్ బాగు చేయించలేదని యువతి ఆత్మహత్య..

మంచిర్యాల, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

సెల్‌ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగితే నిరాకరించారని ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేలాల గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కూతురు సాయిషుమా (19) మంచిర్యాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఇంట్లో ఉన్న సెల్‌ఫోన్ పాడైపోవడంతో బాగు చేయించమని అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది.ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. 'అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు' అంటూ సాయిషుమా మనస్తాపం చెందింది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకుంది. కాసేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కిందికి దించినా అప్పటికే మృతిచెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగరాజు తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లాలో దంపతుల ఆత్మహత్య..

మహబూబాద్ ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)

దంపతులు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిన హృదయ విదారక ఘటన తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం అంకన్నగూడెంలో ఇవాళ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన అనిల్, దేవి దంపతులు అంకన్నగూడెం అటవీ ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే, గత నెల రోజుల క్రితం తమ ఇద్దరు కుమార్తెలకు దంపతులు ఇద్దరు కలిసి పురుగుల మందు ఇచ్చి హత్య చేశారు. అనంతరం వారు గ్రామం నుంచి పరారయ్యారు.తాజాగా, అనిల్, దేవి నిర్మానుష్య ప్రాంతంలో ఉరేసుకుని ఆత్యహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది. కుళ్లిపోయిన స్థితిలో చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలను స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు.. కొద్ది రోజులుగా పరారీలో ఉన్న అనిల్, దేవీలుగా గుర్తించారు. అభంశుభం తెలియని తమ పిల్లలు లాస్య (2), లోహిత (2 నెలల) పాపకు విషమిచ్చిన తర్వాత భార్యాభర్తలు కనిపించకుండా పోయారు. చివరకూ విగతజీవులుగా మారారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## బొడ్రాయి ప్రారంభోత్సవంలో పాల్గొన్న శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 12/ అక్షరం న్యూస్ : శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామంలో మైసమ్మ, బొడ్రాయి నూతన గుడి నిర్మాణంలో అమ్మవారు విగ్రహ ప్రతిష్టాపనలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నానాజీపూర్ గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, సుధాకర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సుకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామస్వామి గౌడ్, ఈశ్వర్, మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లింగం గౌడ్, సంపత్ కుమార్ యాదవ్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శారదా పీఠ ఆధ్వర్యంలో రాజ శ్యామలా అమ్మవారి ఆలయం నిర్మాణం

- కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర రావు, ఎన్‌సీఎల్టీ న్యాయమూర్తి బద్రీ నాథ్
- భక్తులకు అనుగ్రహ భాషణం, ఆశీర్వచనాలు అందజేసిన పీఠాధిపతులు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 12/ అక్షరం న్యూస్ : విశాఖ శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో కోకాపేటలో అంగరంగ వైభవంగా నిర్మిస్తున్న శ్రీ శారదా స్వరూప రాజ శ్యామలా అమ్మవారి ఆలయంలో గర్భన్యాసం (పేళా స్థాపన) కార్యక్రమం ఘనంగా నిర్మించారు. ఆలయ నిర్మాణానికి అతి ముఖ్యమైన ఈ ప్రక్రియ సనాతన సాంప్రదాయ పద్ధతిలో విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జగద్గురు సన్నిధిని ప్రారంభించారు. వాస్తు హెూమాలు, పూర్ణాహుతి, గో పూజ చేసిన అనంతరం మహాస్వామి వారు ఉత్తరాధికారితో కలసి భక్త జనుల సమక్షంలో నూతన ఆశ్రమ ప్రవేశం చేశారు. సమస్త జనుల సంక్షేమం ఆకాంక్షిస్తూ నూతన ఆశ్రమంలో శ్రీ శారదా స్వరూప చంద్రమౌళీశ్వర స్వామివారి ఆరాధన చేశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర రావు, ఎన్‌సీఎల్టీ న్యాయమూర్తి బద్రీ నాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కరీంనగర్ /. చిగురుమామిడి/ ఏప్రిల్ 12( అక్షరం న్యూస్):-

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శుక్రవారం ది హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా) వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సంస్థ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యముకు 2203 రూపాయలు, సాధారణ రకం దాన్యం కు 2183 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు నిర్వాహకులు చెప్యా ల సంతోష్, రైతులు సాయన్న, బుర్ర స్వామి, సురేందర్, అప్పాల రాజు, కుట్ల చంద్రయ్య, గట్టు మొగిలి, బుర్ర మొండయ్య, చింతపుల తిరుపతి, చలిమల ధర్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తోట ఆగయ్య వాక్యాలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**అధికారం పోయిందని ప్రెస్టేషన్లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న తోట ఆగయ్య**




రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్) సిరిసిల్ల పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన సందర్భంగా నేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఒప్పించి సరియైన హామీలు ఇచ్చారనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత కార్మికులకు పరిశ్రమలకు 365 రోజులు శాశ్వత పని కలిగే విధంగా కృషి చేస్తున్నారని సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ పిసిసి మాజీ కార్యదర్శి గడ్డం నరసయ్య విలేకరుల సమావేశంలో అన్నారు. ఇట్టి విషయమై ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తోట ఆగయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆగమేఘాల మీద వచ్చి తూతు మంత్రముగా హామీ ఇచ్చారని పొన్నం ప్రభాకర్ మాటకు విలువ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రి ఖచ్చితమైన హామీ ఇవ్వాలని అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మండిపడ్డారు. తోట ఆగయ్యకు నేత కార్మికుల పరిశ్రమలపై ఎలాంటి అవగాహన లేదని అధికారం పోయిందని ఫ్రస్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వము ఎన్నికల ముందు కెసిఆర్ కేటీఆర్ 17వేల కోట్ల రూపాయలు వివిధ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేశారని వస్త్ర పరిశ్రమలకు నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు వస్త్ర పరిశ్రమకు డబ్బులు ఇస్తామని వాళ్లకు టోకెన్లు కేటాయించి మభ్యపెట్టి ఎన్నికలు అయిన తర్వాత ఎగనామం పెట్టారని ఆరోపించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో పడడానికి గత ప్రభుత్వమే కారణమని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, చేనేత సెల్ అధ్యక్షులు గోనే ఎల్లప్ప, ఎల్లె లక్ష్మీనారాయణ, తాటిపాముల దామోదర్, పిష్క మధు, నక్క నరసయ్య, గొల్లపెల్లి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభను విజయవంతం చేయాలి

**మున్నూరు కాపు సంఘం చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్**



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 12(అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో పటేల్ యూత్ ఫోర్స్ స్టిక్కర్స్ ని ఆవిష్కరణ చేసారు. పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 14వ తేదీన కరీంనగర్ వి-కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభను నిర్వహిస్తున్నామని,అదే రోజు కరీంనగర్లోని బొమ్మ వెంకన్న పటేల్ విగ్రహం నుండి వేలాదిగా యూత్ పటేల్స్ తో బైక్ ర్యాలీ ఉంటుందని,అనంతరం కరీంనగర్ బైపాస్ రోడ్ లోని వి కన్వెన్షన్ లో యూత్ ఫోర్స్ గర్జన సభ ఉంటుందని చొప్పదండి నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. గంగాధర మండలంలోని మున్నార్ కాపు సంఘం పటేల్స్ అధిక సంఖ్యలో హాజరై గర్జన సభను విజయవంతం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం సభ్యులు వేముల భాస్కర్, వేముల అంజి, మడ్లపెల్లి గంగాధర్,వాసాల గంగాధర్, మడ్లపెల్లి జలపతి, దాతు అంజి, తూము నారాయణ, పెరుక శంకర్, వేముల రవీందర్, దొడ్ల ఎల్లారెడ్డి, గంట కిషన్, సామంతుల శ్రీనివాస్, జంగిలి మహేందర్, రుద్రాక్ష రాజేశం, తూము తిరుపతి, జారతి రాజయ్య, పెంచాల చందు, కముటం శ్రీనివాస్, ఆకుల మనోహర్, వోడ్నాల వంశీకృష్ణ, తూము కరుణాకర్, తూము రాజు, జుట్టు శివ, తూము రవి తదితరులు పాల్గొన్నారు

# బీజేఎంసీలో స్మశానవాటికలలో పడకేసిన అభివృద్ధి

- సమస్యలతో నిండిపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు
- సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసిన నల్లగొప్పుల హరీష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 12/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డులో స్మశాన వాటిక పరిస్థితి అధ్వానంగా మారి, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానికంగా ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికలో వసతులు లేక బిల్డింగ్ కూలిపోయి, కనీసం నీటి సదుపాయాలు కూడా లేకుండా గంటల తరబడి కార్యక్రమానికి వచ్చిన ప్రజలు ఎర్రటి ఎండలో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. కోట్ల విలువచేసే ప్రజాధనం ఈ విధంగా నిరుపయోగంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. శుక్రవారం ఓ యువకుడు మృతి చెందడంతో సమస్యను వివరించేందుకు స్థానిక కార్పొరేటర్ తో ఫోన్లో మాట్లాడడానికి ప్రయత్నిస్తే, కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదు అని అక్కడికి వచ్చిన వారు ఆందోళన చెందారు. ఇదివరకే చాలాసార్లు అనేక సమస్యల మీద కలవడానికి ప్రయత్నించిన అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. స్మశానవాటికలో బోర్ పనిచేయక, విద్యుత్ వైర్లు తెగిపోయి, ప్రజలు స్నానం చేయడానికి వీలు లేకుండా పోయింది. ట్యాంకర్ ని ఆశ్రయిస్తే గంటన్నర తరువాత వాటర్ ట్యాంకర్ రావడం గమనార్హం .సోషల్ మీడియా వేదిక ద్వారా కొంతమంది మిత్రులు స్థానిక ప్రజాప్రతినిధుల్ని సంప్రదిస్తే కనీస బాధ్యత లేకుండా, సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటు. ఇదిలా ఉంచితే ఇదే సర్వేనెంబర్ లో భూమిని కొంతమంది ఆక్రమించుకోవడం జరిగింది. స్థానిక నవోదయ యూత్ సభ్యులు స్వతహాగా విద్యుత్ తీగలు తాత్కాలికంగా అమర్చుకొని స్నానం చేయడం బాధాకరమైన విషయం. ముఖ్యంగా మహిళల కోసం నిర్మించిన బిల్డింగ్ కి తలుపులు లేని కారణంగా మహిళలు కార్యక్రమం అనంతరం స్నానం చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ విషయంపై వెంటనే కమిషనర్ స్పందించి సంఘటనలు పునరావృతం కాకుండా స్మశాన వాటికను పునరుద్ధరించి సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంసిపియు రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లగుప్పుల హరీష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# చలో చేవెళ్ల భారీ సభను జయప్రదం చేయండి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 12/ అక్షరం న్యూస్ :**

తెలంగాణా సాధకుడు,తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు చేవెళ్లలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ బహిరంగసభకు హాజరై విజయవంతం చేయాలని

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ ప్రజా ప్రతినిధులు..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

తల్లాడ వ్యవసాయ శాఖ ఏఈఓ గావిధులు నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు,గోపాల్పేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్రావు,వాడపల్లి నాగేశ్వరరావు వారు హాజరైనూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ సెక్యూరిటీ ఉద్యోగి మృతి

జ్యోతి నగర్ ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టౌన్ షిప్ కు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగి ఎం రంగనాయకులు( 56) శుక్రవారం తన ఇంట్లోనే మృతి చెందాడు. జ్యోతి నగర్ టౌన్షిప్ లో ఒంటరిగానే ఉంటున్న రంగనాయకులు శుక్రవారం మధ్యాహ్నం డ్యూటీ కి వెళ్లాల్సి ఉండగా డ్యూటీ కి రాకపోవడంతో సెక్యూరిటీ అధికారి అతని సెల్ ఫోన్ కు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని, ఇదే క్రమంలో తోటి సిబ్బంది ఇంటికి వెళ్లి చూసేసరికి ఇంట్లో పడిపోయి మృతి చెంది ఉన్నాడని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు, ఆంధ్రప్రదేశ్ గిద్దలూరు కు చెందిన మృతుడు రంగనాయకులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసినట్లు పోలీసులు వివరించారు

## తనకు డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా

- **ఆరూరిని ఆదరించి అందలం ఎక్కించా**
- **ఘాటు విమర్శలు చేసిన కడియం**

వరంగల్,ఏప్రిల్12(అక్షరం న్యూస్

తనకు ఎప్పుడైనా డబ్బులు ఇచ్చవా?.. దమ్ముంటే నిరూపించాలని అరూరి రమేష్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అరూరి రమేష్ ఒకప్పుడు తన దగ్గర సాధారణ కార్యకర్తగా ఉన్నాడని.. ఆయన్ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను చేశానన్నారు. తన ద్వారా ఎదిగిన ఆరూరి రమేష్ తనకు వెన్నుపోటు పొడిచాడని కడయం మండిపడ్డారు.శుక్రవారం ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ.. తన కూతురు ఇక్కడే పుట్టి పెరిగిందని.. ఇక్కడే ఉద్యోగం చేసిందని.. తన క్లాస్మెట్ను ప్రేమ వివాహం చేసుకుందని చెప్పారు. తన కూతురు.. చదువుల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్ను ఉపయోగించుకుందని అన్నారు. మతం మారినంత మాత్రాన కులం మారదని 2017లో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిల్లలకు తండ్రి కులం వర్తిస్తుందని.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో తన కూతురు పెళ్లి చేసుకుందన్నారు. తన పనితీరే.. తన పెట్టుబడి.. అదే తన కూతురిని గెలిపిస్తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ కేవలం తన ఒక్కడి వెంట పడడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని.. మాదగిలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి మంద కృష్ణమాదిగ అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటుందని.. రాజ్యాంగాన్ని మారిస్తే రిజర్వేషన్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలకు రాజ్యాంగంపై అవగాహన లేదని.. పదేళ్ల మోడీ పాలనలో చేసింది ఏమీ లేదు.. కాబట్టి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తే తన కూతురు పోటీ నుండి తప్పుకుంటుందని కడియం అన్నారు.

## మాదిగలను విస్మరించిన కాంగ్రెస్

**వారికి ప్రాధాన్యం తగ్గిందన్న మందకృష్ణ**

హైదరాబాద్,ఏప్రిల్12(అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ మాదిగలను అణగదొక్కుతున్నదని కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాదిగలు ఎందుకు ప్రాతినిధ్యం వహించటం లేదని ప్రశ్నించారు. మోత్కుపల్లి నరసింహులుకు ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనం ప్రారంభోత్సవానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎందుకు ఆహ్వానించలేదని సూటిగా ప్రశ్నించారు. ఈ మూడింటికి కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ముస్లిం ఉన్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింగా కనీసం మంత్రి కూడా లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 10 ఏండ్లు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటాడన్న షబ్బీర్ అలీకి స్టాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ఒక ముస్లిం అయ్యుండి మంత్రివర్గంలో నలుగురు రెడ్లకు అవకాశం ఇచ్చి ఒక ముస్లింకి అవకాశం ఇవ్వకపోతే అడిగేది పోయి ఇలా మాట్లాడటం ఏమిటన్నారు. షబ్బీర్ అలీ నువ్వు ప్రభుత్వ సలహాదారుడివి సలహాలు ఇవ్వు, పొగడకు అని సూచించారు.

## గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

- **అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం**
- **దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం**
- **రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే**
- **ప్రదాని మోడీ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(అక్షరం న్యూస్**

లోక్సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీదర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే అని మోదీ వెల్లడించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు.

# నకిలీ నోట్ల చలామణి ముఠా అరెస్ట్

- **నకిలీ 500 రూపాయల నోట్లను చెలామణి చేస్తున్న పుంగనూరు (చిత్తూరు) ముఠా ను పట్టుకున్న సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు**

రూ.6.65 లక్షల విలువైన నకిలీ నగదు స్వాధీనం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 12/ అక్షరం న్యూస్ : నకిలీ నోట్లను చెలామణి చేస్తున్న ఓ ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ, మైలార్దేవ్పల్లి పోలీసులు సంయుక్తంగా చేసిన దాడుల్లో పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణానికి చెందిన గంగరాజు ప్రధాన నిందితుడు, అభినందన్ లు స్నేహితులు. గంగరాజు స్టాక్ బ్రోకరేజ్ బిజినెస్ చేస్తూ పెద్ద ఎత్తున డబ్బు పోగొట్టుకున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. 2 నెలల క్రితం మహారాష్ట్రకు చెందిన సచివ్ పవార్, సురేష్ పవార్ ఫేస్బుక్లో పోస్ట్ చేసిన నకిలీ కరెన్సీ వీడియో ను చూసి, వారిని సంప్రదించి వీడియో కాల్స్ ద్వారా నిర్ధారించుకున్నాడు. వారు నకిలీ 500 రూపాయల నోట్లను 1:5 నిష్పత్తిలో సరఫరా చేస్తారు. కొద్ది రోజుల క్రితం వీరిద్దరూ మహారాష్ట్రలోని నందుర్బార్లోని ఛద్వేల్కు వెళ్లి సచివ్ పవార్, సురేష్ పవార్లను కలుసుకుని మార్కెట్లో పరీక్షించడానికి నమూనాగా 10 నకిలీ నోట్లను కొనుగోలు చేసి సికింద్రాబాద్ కు చేరుకుని ఫేస్బుక్ ద్వారా పరిచయమైన ఒక లక్కీ అనే వ్యక్తికి 5 నోట్లు ఇచ్చి మార్కెట్లో మార్పిడి చేయించి, సులభంగానే మారుతున్నాయని గ్రహించాడు. గంగా రాజ 3.5





లక్షలు పోగు చేసుకుని ఇద్దరూ బెంగుళూరు, సూరత్, నందుర్ బార్ మీదుగా మహారాష్ట్రలోని ఛద్వేల్ అనే పట్టణానికి చేరుకుని సచివ్ పవార్, సురేష్ పవార్లను కలిసి రూ.17 లక్షల నకిలీ నోట్లను తీసుకుని 3.5 లక్షలు చెల్లించాడు. గంగరాజు పోలీసుల చేకింగ్స్ ఎక్కువగా ఉన్నాయనే భయంతో అక్కడే కొన్ని నకిలీ నోట్లు పారవేసి, బెంగుళూరుకు వెళ్లి తమిళనాడులోని తిరువూరుకు చెందిన రవి అనే వ్యాపారికి నకిలీ నోట్లు ఇవ్వడానికి ప్రయత్నించారు కానీ ఒప్పందం కుదరలేదు. అక్కడనుండి హైదరాబాద్ చేరుకుని సికింద్రాబాద్లోని లాడ్జిలో బస చేశారు. మల్కాజిగిరి లోని సాయిరాం థియేటర్ సమీపంలోని తెలిసిన నరేష్ అని వ్యక్తి సహాయంతో బైక్ అద్దెకు తీసుకున్నాడు.

అద్దెకు తీసుకున్న గ్లామర్ బైక్ పై నకిలీ నోట్లను విక్రయించేందుకు మైలార్దేవ్పల్లి పీఎస్ పరిధిలోని మెహఫిల్ రెస్టారెంట్కు చేరుకున్నారు. విషయం తెలుకున్న ఎస్వోటీ పోలీసులు, మైలార్దేవ్పల్లి పోలీసు బృందం వారిని పట్టుకుని రూ.6.65 విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ రూ.500 నోటు పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండవలసిన చోట చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించారని పోలీసులు తెలిపారు. తదుపరి విచారణకు నిందితులను మైలార్దేవ్పల్లి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి..





- **కార్యకర్తలే పార్టీకి గుండెకాయ..**
- **పెనుబల్లి లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య, వద్దిరాజు రవిచంద్ర**

ఖమ్మం/తల్లాడ పెనుబల్లి, ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పొరపాటు చేస్తే ప్రజలు మరింత ఇబ్బంది పడతారని, విజ్ఞత తో ఆలోచించి, తెలివైన నిర్ణయం తీసుకోవాలని

బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పెనుబల్లి లో కనగాల వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పనిచేసి, తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు.గతంలో ఈ మండలం నుంచి తనకు అధిక మెజార్టీని ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు అంతకు మించి న మెజార్టీ ఇచ్చి, గెలిపించాలన్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో కేసీఆర్ బ్రహ్మాండమైన పాలన అందించారని, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు . ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ సామాజిక న్యాయం పాటించారని, మిగతా పార్టీల్లో ఈ పరిస్థితి లేదని, జిల్లాలో బీసీ కి రాజ్యసభ ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్ ది అని పేర్కొన్నారు.ప్రజల్లో ఆలోచన మొదలైందని, ప్రజల్లోకి వెళ్లి సైనికుల్లా పని చేయాలన్నారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే, ఐదేళ్లు కార్యకర్తలకు అండగా ఉంటానని నామ అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణ వాణి వినిపించే సత్తా బీఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని పేర్కొన్నారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని కోరారు. అలవికాని హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పుడిప్పుడే ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసి వచ్చిందని, కసితో ఉన్నారని, నామ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలవడం తథ్యమన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కార్యాచరణ రూపొందించుకొని ఎక్కడివారు అక్కడ క్షేత్ర స్థాయిలో పని చేసి, నామ నాగేశ్వరరావు మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చి, మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. జిల్లాలో నామ ఆధ్వర్యంలోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని, జిల్లా గొంతుకై పార్లమెంట్ లో పెద్ద ఎత్తున గళం విప్పిన నాయకుడు నామ అన్నారు. విభజన సమస్యలు, గిరిజన యూనివర్సిటీని సాధించిన నాయకుడు అన్నారు.తెలంగాణ ప్రయోజనాలు కాపాడటమే కాకుండా తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొట్టమొదటి ఓటు వేశారని గుర్తు చేశారు.అందరం కలిసి మెలిసి పనిచేస్తే మళ్లీ గత ఫలితాలే పునరావృతం కావడం తథ్యమని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రజల భ్రమలు ఇప్పుడిప్పుడే తొలగిపోతున్నాయని, బూత్ కేంద్రంగా ప్రజల్లోకి వెళ్లి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని. అన్నారు. పార్టీని కాపాడుకునే సైనికులు కార్యకర్తలని,నిబద్ధతతో పని చేసి, నామ విజయానికి కంకణబద్ధులై శ్రమించాలన్నారు. మనకు సమర్ధవంతమైన ఉందని, ప్రజల్లోకి వెళ్లి, వారి హృదయాలను గెల్చుకునేలా పని చేయాలని అన్నారు.పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించాలంటే నామ గెలుపును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఎంపీపీ లక్కినేని ఆలేఖ్య, జడ్పీటీసీ మోహన్ రావు, లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చలపతిరావు, లగడపాటి శ్రీనివాసరావు, గిరిజాపతి, వెంకటరెడ్డి, తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, వినీల్, వేముల నర్సింహారావు, , సుధీర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):**

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన విషాద ఘటన మండలంలోని కొత్తపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాసగోని బాలాజీ (63) వృత్తిలో భాగంగా శుక్రవారం కల్లు గీసె క్రమంలో తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కింద పడగ తీవ్ర గాయాలై మృతి చెందడం జరిగింది. వెంటనే స్థానికులు 108 లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. మృతుని భార్య సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.



# వార్-2 కోసం ముంబై చేరిన ఎన్టీఆర్

హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ , బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వార్ 2 . తారక్ ఈ సినిమాతో హిందీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. వార్ 2 షూట్ కోసం తారక్ ముంబైలో ల్యాండ్ కాగా.. తారక్ తన హెయిర్‌స్టైల్‌ను కవర్ చేస్తూ టోపీని పెట్టుకున్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చే మాస్ సాంగ్‌ను షూట్ చేయబోతున్నారట. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన స్పెషల్ సాంగ్ త్వరలోనే షూట్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ మాస్ డ్యాన్సర్లు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్‌ను ఎ÷-లాన్ చేశాడట.వార్ ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారని తెలిసిందే. ఈ సారి వార్ 2లో రాబోయే పాట నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడని ఇన్‌సైడ్ టాక్. వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని తెలుస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.



ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్ట వార్ 2 కావడం విశేషం.

# పుష్ప ది రూల్..ఆడియో రైట్స్ 60కోట్లు

హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కో? అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.







# ఆకట్టుకోలేక పోయిన ఫ్యామిలీ స్టార్

**చిన్నా చితక సినిమాలదీ అదేదారి**

హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)




ప్రతి శుక్రవారం టాలీవుడ్ లో చిన్న, పెద్ద సినిమాలు ఏవో ఒకటి విడుదలవుతూ ఉంటాయి. గత వారం విజయ్ దేవరకొండ నటించిన 'ఫామిలీ స్టార్' విడుదలైంది, అలాగే మలయాళంలో విజయవంతమైన సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో అనువాదం చేసి విడుదల చేశారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన సినిమాకి పరశురామ్ పెట్ల దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. అయితే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు అనే చెప్పాలి. ఈ సినిమాకి ఎందుకో అంతగా ఓపెనింగ్స్ రాలేదు, అలాగే విమర్శకుల నుండి కూడా ఈ సినిమాకి ప్రసంశలు రాలేదు. ఈ సినిమా విడుదలకి ముందు చిత్ర నిర్వాహకులు ఇది ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ప్రచారం చేశారు. కానీ సినిమాలో ఆ మధ్యతరగతి కుటుంబ కష్టాలు ఎక్కడా కనిపించలేదని, అదీ కాకుండా రెండో సగం పూర్తిగా భిన్నంగా ఉందని చెపుతున్నారు. ఏమైనా ఎంతో ఆశలు పెట్టుకున్న ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికిలబడింది. విజయ్ దేవరకొండకి ఇది ఒక ఎ÷-లాపు, అలాగే మృణాల్ ఠాకూర్ కి టాలీవుడ్ లో మొదటి ఫ్లాపు నమోదు చేసుకున్నారు అని అనలిస్ట్స్ చెపుతున్నారు. ఇక మలయాళం సినిమా 'మంజుమ్మల్ బాయ్స్' తెలుగులో బాగానే నడిచింది అని చెప్పొచ్చు. ఈ సినిమా పట్ల ప్రేక్షకులు కొంచెం ఆసక్తిగానే చూసారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా మలయాళంలో ఎక్కువ డబ్బులు వసూలు చేసిన సినిమాగా చరిత్ర సృష్టించింది. మామూలుగానే మలయాళం సినిమాలు అంటే ఈమధ్య తెలుగు ప్రేక్షకులు చూస్తున్నారు, అందుకని ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర బాగానే నడిచింది అని అంటున్నారు. మూడు సినిమాలు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', 'లవ్ గురు', 'శ్రీరంగ నీతులు', విడుదలయ్యాయి, కానీ బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక్క సినిమా కూడా ప్రభావం చూపించలేకపోయాయని అంటున్నారు. అంజలి నటించిన 50వ సినిమా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది', కోన వెంకట్ రచన, నిర్మాత కూడాను. అయితే ఈ సినిమాకి అసలు ఎక్కడా బజ్ కనిపించలేదు, వినిపించలేదు అని అనలిస్ట్స్ అంటున్నారు. విజయ్ ఆంటోనీ నటించిన డబ్బింగ్ సినిమా 'లవ్ గురు' సినిమాకి కూడా ఓపెనింగ్స్ అస్సలు లేకుండా పోయాయని అంటున్నారు. ఈ సినిమాకి కూడా బజ్ లేదని అంటున్నారు. ఇంకో చిన్న సినిమా 'శ్రీరంగ నీతులు' విడుదలైంది, సినిమాకి మంచి పాజిటివ్ టాక్ వుంది, కానీ ప్రేక్షకులు మాత్రం కరువయ్యారు అని తెలుస్తోంది.అలాగే డబ్బింగ్ సినిమా 'డియర్' విడుదలైంది. ఇందులో ఐశ్వర్య రాజేష్, జీవీ ప్రకాష్ కుమార్ జంటగా నటించారు, కానీ ఈ సినిమా విడుదలైనట్టుగానే ఎవరికీ తెలియదు అని అంటున్నారు. ఈ సినిమా కూడా ఇంకో డబ్బింగ్ సినిమా విడుదలైంది, వెళ్ళిపోయింది అనేట్టుగా వుంది అని చెపుతున్నారు. రెండు వారాల క్రితం విడుదలైన 'టిల్లు స్క్వేర్' ఇంకా బాక్స్ ఆఫీస్ దగ్గర కొంచెం నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. ఆ సినిమా ఇప్పటికే రూ. వందకోట్లకి పైగా కలెక్టు చేసి, నిర్మాతకి, డిస్ట్రిబ్యూటర్స్ కి మంచి లాభాలు తెచ్చి పెట్టింది.

# కార్తికేయ మూవీ ..భజే వాయువేగం



హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)

ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ.

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# ఓటిటిలోకి వచ్చేసిన గామి




హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)

విశ్వక్ సేన్, చాందినీ చౌదని హీరో హీరోయిన్లుగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గామి' . కార్తిక్ శబరీష్ నిర్మాతగా వచ్చిన ఈ మూవీకి నరేష్ కుమరన్ సంగీతాన్ని అందించారు. మార్చి 8న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 12 నుంచి జీ5 ఓటీటీ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ స్నో కింగ్‌డమ్ లో మీడియాతో ముచ్చటించింది. స్నో కింగ్‌డమ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించటం ఇండియాలోనే ఇదే తొలిసారి. దీంతో మరోసారి ఈ సినిమా వార్తలలో హైలెట్ అవుతోంది. ఈ కార్యక్రమంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో ఇలా స్నో కింగ్‌డమ్‌లో నిర్వహించాలనే ఐడియా అంతా కూడా జీ5 టీమ్‌దే. ఇలాంటి ఐడియా నాకు ఎందుకు రాలేదని అనుకుంటున్నాను. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని కూడా ఇలా చలిలోనే చేసేవాడ్ని. గామిలాంటి సినిమాలకు మామూలుగా అవార్డులు, ప్రశంసలు వస్తుంటాయి.. కలెక్షన్లు రావని అంతా అనుకుంటారు. కానీ ఇది నా కెరీర్‌లో బి÷-గగెస్ట్ ఓపెనింగ్స్, కలెక్షన్లను సాధించింది. గామిలో కమర్షియల్ అంశాలేవీ ఉండవు. అయినా ఆడియెన్స్ చాలా బాగా ఆదరించారు. వారణాసిలోని ఘాట్‌లో శవాలు కాలుతున్నా కూడా ఓ 20 నిమిషాలు షూట్ చేశాం. చావుని వాళ్లు సెలెబ్రేట్ చేసుకున్నారు. అప్పుడు నాకు జీవితం చాలా చిన్నది అనిపించింది. ఇలాంటి కథను నమ్మాలి. నాకు పెద్ద రిస్క్ అనిపించలేదు. ఓ లాప్ సినిమాను తీయడం కంటే.. ఇలాంటి కథను నమ్మడం బెటర్. 'గామి'ని థియేటర్లో అందరూ చూశారు. మాకు మంచి రివ్యూలు ఇచ్చారు. ఓటీటీలోనూ మా చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.డైరెక్టర్ విద్యాధర్ కాగిత మాట్లాడుతూ.. థియేటర్లో మా సినిమా కొంత మందికి అర్థం కాలేదనే కంప్లయింట్స్ వచ్చాయ్. ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మూడు నాలుగు సార్లు చూస్తే మా థీమ్ ఏంటి? మా కాన్సెప్ట్ ఏంటి? అన్నది అందరికీ ఈజీగా అర్థం అవుతుంది. మేం ఎప్పుడూ ఈ సినిమా కోసం లెక్కలు వేసుకోలేదు. చిన్నా, పెద్దా.. బ్జడెట్ అంటూ ఇలా లెక్కలేసుకుండా సినిమా తీశాం. అందరూ వీక్షించండని కోరారు.

## షారూఖ్‌తో కలసి పనిచేయడమంటే ఇష్టం: ప్రియమణి

హైదరాబాద్,ఏప్రిల్12 అక్షరంన్యూస్)

షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది.

# ఏపిలో కూటమికి అసమ్మతి తలనొప్పి

- టిక్కెట్ దక్కని వారు అసమ్మతి రాగం
- నేతలను బుజ్జగిస్తూ సాగుతున్న ప్రచారం

విజయవాడ,ఏప్రిల్12అక్షరం న్యూస్

ఏపీలో నామినేషన్ గడువు దగ్గర పడుతోంది. కూటమి నేతల్లో ఆగ్రహ జ్వాలలు ఇంకా చల్లారలేదు. అసంతృప్తులను చల్లార్చేందుకు కూటమి నేతలు ఉమ్మడిగా ప్రచారం మొదలెట్టినా.. ఎక్కడో ఓ దగ్గర లుకలుకలు తప్పడం లేదు. కొన్నిచోట్ల టికెట్ దక్కలేదని, మరోచోట రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో కేడర్ అయోమయంలో ఉంది. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పొత్తు, సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ప్రకటన మొదలు.. ఇప్పటివరకూ పలు నియోజకవర్గాల్లో అసమ్మతి పూర్తిగా చల్లారలేదు. కొన్నిచోట్ల కేడర్ పెద్దయెత్తున నిరసనలు, రాజీనామాల నేపథ్యంలో ఒకరిద్దరు అభ్యర్థులను మార్చింది టీడీపీ అధిష్ఠానం. జనసేనలోనూ కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ దక్కక నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పటి వరకు కూటమిలో రెబల్స్ బెడద, అసంతృప్త జ్వాలలు ఇంకా చల్లారలేదు. ఐతే త్వరలో ఇవన్నీ సమసిపోతాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ అసంతృప్తులను చల్లార్చేందుకు ఉభయగోదావరిజిల్లాలో కూటమి ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. అసంతృప్తనేతలతో మాట్లాడి బుజ్జగించే ప్రయత్నం చేస్తోంది. కడపజిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వింత పరిస్థితి నెలకొంది. చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థిని తానేనంటూ టీడీపీ నేత బాల సుబ్రహ్మణ్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు టీడీపీ నేత చెంగల్రాయుడు కూడా ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థిపై చంద్రబాబు పునరాలోచన చేస్తారని చెబుతున్నారు. దాంతో ఇద్దరు నేతల ప్రచారంతో తెలుగు తమ్ముళ్లలో అయోమయం నెలకొంది. తూర్పు గోదావరిజిల్లా అనపర్తిలో బీజేపీ అభ్యర్థి, మాజీ సైనికుడు శివరామకృష్ణంరాజు బిక్కవోలు లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. అయితే శివరామకృష్ణం రాజు ప్రచారాన్ని టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేసేవరకూ టీడీపీ కండువా మెడలో వేసుకోవద్దంటూ వాగ్వాదానికి దిగారు. దాంతో కండువా తీసేసి ప్రచారం చేశారాయన. మరోవైపు తనకే టికెట్ కేటాయిస్తారంటున్నారు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అయితే అభ్యర్థి ఎవరైనా వైసీపీని ఓడించడమే లక్ష్యమని బీజేపీ నేత శివరామకృష్ణం రాజు అన్నారు. నెల్లూరుజిల్లా కావలిలోనూ రెబల్ రాజకీయం హీటెక్కింది. టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డ పసుపులేటి సుధాకర్.. స్వతంత్రంగా బరిలో దిగాలని డిసైడయ్యారు. టికెట్ విషయంలో టీడీపీ తనను మోసం చేసిందని.. తానూ గెలిస్తే సొంత నిధులతో కావలిని అభివృద్ధి చేస్తానన్నారు సుధాకర్. పశ్చిమ గోదావరిజిల్లా తణుకులో జనసేనకు విడివాడ రామచంద్రరావు ఝలక్ ఇచ్చారు. టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న ఆయనతో పార్టీ నేతలు చర్చలు జరిపినా టీడీపీ అభ్యర్థి రాధాకృష్ణతో కలిసి పనిచేయటానికి ముందుకురాలేదు. పవన్ తణుకు పర్యటనలో ప్లే కార్డులు పట్టుకుని నిరసన చేశారు విడివాడ అనుచరులు. గెలిచే టికెట్స్ త్యాగం చేస్తారా? వారాహియాత్రలో ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదంటూ ప్లే కార్డులను ప్రదర్శించారు. ఇక ఇలాంటి అసమ్మతుల జాబితాలో గతంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన మహిళా నాయకురాలు గిడ్డి ఈశ్వరి కూడా ఉన్నారు. 2019లో టీడీపీ తరఫున ఓడిపోయినప్పటికీ ఆ పార్టీనే నమ్ముకుని ఈ ఐదేళ్లు పనిచేశారు. అయితే అనూహ్య పరిణామాల మధ్య ఉపాధ్యాయ వృత్తి నుంచి రిటైర్ అయిన కిల్లు వెంకట రమేష్ నాయుడుకి టికెట్ కేటాయించింది తెలుగుదేశం. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు గిడ్డి ఈశ్వరి. బుధవారం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో బహిరంగంగానే ప్రకటించారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి పాడేరును చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇస్తానన్నారు.

# మైలర్‌దేవ్ పల్లిలో భారీగా నకిలీ కరెన్సీ పట్టివేత

- 7 లక్షల విలువ చేసే 500 రూపాయల ఫేక్ కరెన్సీని సీజ్

రంగారెడ్డి,ఏప్రిల్12అక్షరం న్యూస్

రంగారెడ్డి జిల్లా మైలర్‌దేవ్ పల్లిలో భారీగా నకిలీ కరెన్సీని పట్టుకున్నారు పోలీసులు. 7 లక్షల విలువ చేసే 500 రూపాయల ఫేక్ కరెన్సీని సీజ్ చేశారు శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు. ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిన గంగరాజు, అభినందన్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 10 కట్టల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో ఫేక్ కరెన్సీ ప్రింటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో మైలార్ దేవ్ పల్లిలోని మెహిఫిల్ రెస్టారెంట్ దగ్గర నకిలీ నోట్లను అమ్ముతున్న నిందితులిద్దరిని పోలీసులు పట్టుకున్నారు. 500 రూపాయల నోట్ల కట్టలలో కింద మీదా అసలు నోట్లు పెట్టి మధ్యలో నకిలీ నోట్లు పెట్టారు. నకిలీ 500 రూపాయల నోటు పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండవలసిన చోట చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించారు. వారి నుంచి 6.62 లక్షల విలువ చేసే 500 రూపాయల 10 కట్టలను స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలంటూ సూచిస్తున్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

- పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

హైదరాబాద్,ఏప్రిల్12అక్షరం న్యూస్



:అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు.

వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.

# నగరంలో పాగా వేయాలన్న ఆలోచనలో రేవంత్







- పట్టుకోసం బిఆర్ఎస్..ప్రతిష్ట కోసం బిజెపి
- నగరపరిధిలో పార్లమెంట్ సీట్లపై గురి
- మూడు సీట్లను గెల్చుకోవడంపై మూడు పార్టీల దృష్టి

హైదరాబాద్,ఏప్రిల్12(అక్షరం న్యూస్

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో బిఆర్ఎస్ అత్యధిక సీట్లను సాధించింది. ఈ క్రమంలో పార్లమెంటులో తమదే విజయం అన్న ధీమాలో ఉంది. అధికార కాంగ్రెస్ కూడా పావులు కదుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో నేతలను పార్టీలో చేర్చుకుంది. ఈ క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌లు కూడా ఆయా స్థానాల్లో పట్టు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్నాయి. నగరంతో పాటు, రంగారెడ్డి పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాలకు అబ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచింది. సికింద్రాబాద్‌లో ప్రకటించినా దానం నాగేందర్ ప్రచారాన్ని ముమ్మరం చేయడం లేదు. ఆయన అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి అనుమానం ఉండడమే ఇందుకు కారణం. అక్కడ అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క స్థానం గెలువలేకపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 16, బీజేపీ ఒకటి, ఎంఐఎం 7 స్థానాలను దక్కించుకున్నాయి. గ్రేటర్‌లో పట్టు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ తాజా పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాలను కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకనుగుణంగా ఆయా సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో మెజార్టీ సీట్లను పొందిన తాము పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పైచేయి సాధిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉండగా, దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్నందున ఆ మూడు స్థానాలతోపాటు ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటును కూడా కైవసం చేసుకుంటామని కాషాయ నేతలు ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, పాగా వేయాలని బిజెపి తహతహ లాడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలంపార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. తనకు ఉన్న పరిచయాలను వినియోగించు కుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటీ నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట ఎక్కువగా కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు ప్రచారం నిర్వహిస్తూనే నేరుగా కలుస్తూ..ఓటర్లను ఆకర్శిస్తున్నారు. ఈసారి ఎంపీగా గెలువాలనే లక్ష్యంతో ఈటల రాజేందర్ ఆయన కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు. మొదటి జాబితాలోనే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మాధవీ లత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన ప్రచార జోరును పెంచారు. అప్పటికే ఆమె గత కొంతకాలంగా లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో పలు సేవా, ఆరోగ్య, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గంలో పట్టు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమెను బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఇక అప్పటినుంచి చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, చార్మినార్, గోషామహల్ కార్వాన్, మలక్‌పేట నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తున్నారు. మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఆమె కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మజ్లిస్ హయాంలో అభివృద్ధి లేదని, పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆమె ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కంటే ఈ సారి హైదరాబాద్‌లో బీజేపీ, మజ్లిస్ మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# మానుకోటలో పాగా వేసేదెవరో

- ముగ్గురూ పాత కాపులే కావడంతో ఆసక్తి
- తమను విస్మరించారన్న కోపంలో ఆదివాసీలు







మహబూబాబాద్,ఏప్రిల్12 అక్షరం న్యూస్

మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్‌టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ముగ్గురు కూడా నియోజకవర్గానికి పాత కాపులే కావడంతో పోటీ ఆసక్తి గొల్పుతున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది.

అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న తమను పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదంటూ ఆదివాసీలు ఆందోళన చేపడుతున్నారు. మూడు ప్రధాన పార్టీ లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్లు కట్టబెట్టాయని ఆరోపిస్తున్నారు. ఈసారి తాము ఎన్నికల బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఈ పరిణామం రాజకీయ పార్టీలను కలవరపరుస్తున్నది. నియోజకవర్గం లో దాదాపుగా నాలుగు లక్షల ఓట్లు ఆదివాసీలవే ఉంటాయని చె బుతున్నారు. ఇప్పటికే కొందరు ఆదివాసీ నేతలు ఎన్నికల రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో మద్దతు కూడగడుతున్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబం ధం లేకుండా ఎన్నికల బరిలో దిగుతామని చెబుతున్నారు. ఆదివాసీలు తెరమీదకు రావడంతో పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాల్సి ఉంది. 2009, 2014, 2019లో మూడుసార్లు జ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కోసారి ఎన్నికయ్యా రు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థిత్వాలు తేలడంతో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు అసెంబ్లీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ జెండా పాతింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. హబూబాబాద్ పార్లమెంటుకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. కేంద్రంలో ఏర్పడ్డ యుపిఎ-2 లో బలరాం నాయక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాం గ్రెస్ ద్వారా తెలంగాణ కోసం ఉద్యమించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన త ర్వాత తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ విజయం దక్కించుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతా రాం నాయక్ విజయం సాధించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపి సీతారాం నాయక్‌ను కాదని, టిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను అధిష్ఠానం బరిలోకి దించింది. అప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ హవా ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఆమె విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి కవిత, బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మూడు ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు వ్యక్తులే ఈసారి మళ్లీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.

ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత కూడా తన ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ నుంచి నేతలు ఫిరాయిస్తున్నా కేడర్‌తో మమేకం అవుతున్నారు. బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కూడా పార్టీ శ్రేణులు కలుపుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు.

ముగ్గురికి కూడా నియోజకవర్గంలో పట్టు ఉన్నప్పటికీ ఎవరికి వారే తమ పట్టును మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా? ఇంకొకరేమో బలీయమైన కేడర్ ఉందనే నమ్మకంతో ధీమాతో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలో ఆరుచోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇది కూడా తనకు ప్లస్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సీతా రాం నాయక్ మాత్రం ప్రధాని మోడీ హవాను నమ్ముకున్నారు. గతంలో టిఆర్ఎస్ ఎంపిగా పనిచేసినందున అప్పటి కేడర్ కూడా తనకు ఈ ఎన్నికల్లో సహకరిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నందున లాభిస్తుందని బిజెపి అంచనా వేస్తున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మాత్రం క్షేత్ర స్థాయిలో బలంగా ఉన్న కేడర్‌ను నమ్ముకుంటున్నది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు..



**ఖమ్మం/తల్లాడ మధిర ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** మధిర మండలం సిరిపురం గ్రామంలో కంభంపాటి సునందరావు, కుమారుడు అగ్రికల్చర్ ఏఈఓ గురుమూర్తి, నిఖిత ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, నంద్రు విజయరావు, కనకపూడి శ్రీను, కనకపూడి సులోమాన్, వెల్లంకి సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.?

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన...



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)** ఖమ్మం :తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పినపాక పీడర్‌లో నేడు విద్యుత్‌కు అంతరాయం



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని పినపాక ఫీడర్ లో మరమ్మత్తుల దృష్ట్యా రెడ్డిగూడెం,మంగపురం, గొల్లగూడెం, అంబేత్కర్ నగర్ గ్రామాలలో విద్యుత్తు అంతరాయం కలగన ఉందని తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం 11 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఉంటుందని వెల్లడించారు. ఆయా గ్రామాల్లోని వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## కలియుగ దైవం వీరాంజనేయ స్వామి....

**- హనుమాన్ మాల వేసుకున్న భక్తులు .**



**మెదక్ బ్యూరో /తూప్రాన్ /ఏప్రిల్ 12(అక్షరం న్యూస్ ):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పెద్ద చెరువు పచ్చని పంట పొలాల వెలసిన స్వయంభు వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం నాడు హనుమాన్ మాల గురు స్వామి శలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి హనుమాన్ మాల ధరించిన గడ్డం ప్రశాంత్ కుమార్, మల్లికార్జున్ గౌడ్ , బాయికాడి వెంకటేష్, నాగరాజు, రేపల్లె యాదగిరి, దయానంద్, లడ్డు, బిట్టు ప్రవీణ్, కిషోర్, 30 మంది స్వాములు. అనంతరం ఆత్రేయ శర్మ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కలియుగ దైవమని , దుష్టశిక్ష నివారకుడని మానవ మనుగడకు హనుమాన్ మాలదరణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రమంలో శేఖర్, అజయ్, సతీష్, యాదగిరి, రేపల్లె నాగరాజు , బండ నాగరాజు, బాబు గౌడ్ రోహిత్ గౌడ్, హనుమాన్ స్వాములు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 14 న పాల్వంచలో జిల్లా మిడిల్, లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ ...



BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

CIRCULAR

We are glad to inform you that the Bhadradri Kothagudem District Athletics Association is proposed to conduct DISTRICT MIDDLE & LONG DISTRANCE SELECTION TRAILS on 14.04.2024 (SUNDAY) at 8.00 am at District Youth & Sports Office Grounds,Srinivsa Colony,Palvancha to pick up Bhadradri Kothagudem District Middle & Long Distance Team to take part in 3rd Telangana State Middle & Long Distance Athletic Championship to be held on 28th April,2024 at S.V.Degree College,Suryapet.

The following events will be conducted for various age groups:-

| Boys&Girls under 14 years | Boys & Girls under 16 years | Boys & Girls under 18 years | Boys & Girls under 20 years | Men & Women |
|---|---|---|---|---|
| 100M | 100M | 100M | 100M | 100M |
| 600M | 400M | 400M | 400M | 400M |
| | 800M | 800M | 800M | 800M |
| | 2000M | 2000M | 1500M | 1500M |
| | | | 5000M/3000MG | 5000M/3000MW |

GENERAL:-
1) This Selection Trails is open to all for Bhadradri Kothagudem District athletes only.
2) No Entree fee for participation
3) The athletes should bring their age proof certificates before Age verification committee.
4) Boys & Girls under 14 years Born between 29.04.2010 & 28.04.2012.
5) Boys & Girls under 16 years Born between 29.04.2008 & 28.04.2010.
6) Boys & Girls under 18 years Born between 29.04.2006 & 28.04.2008.
7) Boys & Girls under 20 years Born between 29.04.2004 & 28.04.2006.
8) The athletes are advised to report on 14.04.2024 at 8.00 AM at the venue and for further Details contact Shri P.Nagender ,Athletic Coach : 9963659598.

K.MAHIDHAR
General Secretary
BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీ అదివారం ఉదయం 8 నుండి పాల్వంచ ,శ్రీనివాస కాలనీ ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నందు జిల్లా మిడిల్ %ు% లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ ఎంపికలు 14 ,16 ,18 మరియు 20 సంవత్సరాలా లోపు బాల ,బాలికలకు మరియు స్త్రీ ,పురుషులకు లకు 100 ,400 ,800 ,1500 , 3000, 5000 మీటర్లు, పరుగు పందెం , అంశాలలో పోటిలు నిర్వహిస్తారని. ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 28వ తేదీ లో సూర్యాపేట లో జరుగనున్న రాష్ట్ర పోటీలకు పంపుతామని తెలిపారు. కావున జిల్లా లోని క్రిడాకారులు ఈ నెల14 న ఉదయం 8 గంటలకు అథ్లెటిక్ కోచ్ పి. నాగేందర్ , 9963659598 సంప్రదించాలని తెలిపారు.

## బీఎస్పీ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ఆకేపోగు రాంబాబు నియామకం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్12/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా ఆకేపోగు రాంబాబు నియాకమయ్యారు. గురువారం నా వనపర్తి జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ గద్వాల జిల్లా నూతన అధ్యక్షుడిగా ఆకేపోగు రాంబాబును నియమించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన మూడు నెలల తర్వాత అప్పటి రాష్ట్ర కోఆర్డినేటర్ పసుపుల బాలస్వామి ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరడం జరిగిందని రాంబాబు అన్నారు. నాటి నుండి నేటి వరకు పార్టీలో వివిధ పదవులు చేపట్టడం జరిగిందన్నారు. నా మీద నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గద్వాల జిల్లాలోని సీనియర్ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ నియమాల ప్రకారం నడుచుకొని జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మనింద్ర కుమార్,ఎర్రవల్లి మండల అధ్యక్షులు ఉపేందర్,ఆకేపోగు బిసన్న ఇతరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు






**మెదక్ బ్యూరో, కౌడిపల్లి, ఏప్రిల్ 12(అక్షరం న్యూస్):** కౌడిపల్లి మండలం వెల్మకన్నలోని శ్రీ రాయగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగాయి. ఉత్సవాల్లో భాగంగా అలివేలు మంగ, పద్మావతి, శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు విశేష పూజలు చేశారు. అనంతరం ఆశ్వవాహన రథంలో కొలువుదీర్చి గ్రామ వీధుల్లో ఊరేగించారు. గోవింద నామం మార్మోగింది. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై భాగ్యనగర్ కు చెందిన శ్రీ మయూరి నాట్య కళా సాధన సంస్థ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. గురువులు వెంకట శ్రీ లక్ష్మి, రమ్య మౌనిక తమ శిష్యులతో చేయించిన ఈ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఉగాది జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగు రోజుల పాటు శ్రీ రాయగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు, భాగవతం, భరత నాట్యం, కళ్యాణం, భాగవతం, అశ్వవాహన సేవ ఊరేగింపు, రావణ లంకా దహన కార్యక్రమం, రథోత్సవ కార్యక్రమాలు చేసి చక్ర స్నానంతో ముగింపు చెయ్యడం జరిగిందని మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమాలల్లో పాల్గొని విజయవంతం చేసిన గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బందికి, భజన భక్తులు, అర్చక బృందం, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన మాజీ సర్పంచ్ లు, వార్డు సభ్యులు,ఎంపిటిసిలకు భక్తజనులు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు. ఉగాది జాతర బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మాజీ సర్పంచ్ రాజేందర్, వైస్ ఎంపిపి నవీన్, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం, ఉపాధ్యక్షులు రెడ్డి నర్సింలు, కర్రోల విఠల్, ఆలయ అర్చకులు, కారోబార్ గ్రామ పెద్దలు అవుసుల మల్లేశం, బాల్ లింగం, రవి సాగర్, కర్ణం బాగులు, అశోక్, వనమాల రాజు, ముత్యాలు , రాములు, మల్లేశం, రాకేష్, కాయిత లక్ష్మణ్, నర్సింలు, రాజేశ్వర్, కుమ్మరి సతీష్, రజనీ సాగర్, రమేష్, మహిపాల్ గ్రామ మరియు పరిసర గ్రామ భక్త జనులు నిర్వహించారు.

# వృద్ధులకు ఆర్థిక సాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి









**ఖమ్మం/వైరా ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో జీవన సంధ్య వృద్ధాశ్రమం ను సందర్శించి పలువురిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనల్ని కనీ పెంచి పోషించిన తల్లి తండ్రుల కన్న ఏది ఎక్కువ కాదని, మనకి జన్మ నిచ్చేన తల్లి తండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమనీ అన్నారు. తల్లి తండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడుకోవాలని కోరినారు. మానవసేవే మాధవసేవ అని, ఆపదలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆశ్రమంలో వుంటున్న కోడుమూరు నాగ వెంకటేశ్వరావునీ పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరికొంత మందికి పండ్లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు, వృద్ధులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ అధ్యక్ష విజయ సంకల్ప సభ



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 12 అక్షరం న్యూస్:** జరగబోయే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభ విజయవంతం చేయగలరని నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం రాంబాబు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయగలరని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపులో భాగస్వామ్యం కావాలని ప్రతి బూత్ నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా కార్యచరణ జరపాలని అన్నారు నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు దశాదిశా నిర్దేశించడం జరిగింది కావున ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ఇన్చార్జ్ గుడిపూడి రాధాకృష్ణ నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు,గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్విరాజ్ ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), పొదిళ్ల రామచందర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజీ నరేందర్, మధ్యల శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్ ,చేను నరేష్, యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కుసుమ భవాని శంకర్ ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వనం వీడండి జనజీవన స్రవంతిలో కలవండి







**- ఎస్పీ రోహిత్ రాజ్**
**- పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు**
**- నిషేధిత సిపిఐ మావోయిస్ట్ దళ సభ్యుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ**
**- జిల్లా పోలీసులు మరియు 141బి ఎన్**
**- 81 బిఎన్లి సీఆర్పీఎఫ్ మరియు %జ్రాఖీ% దక్షిణ మండల రేంజ్ ఫీల్డ్ టీం సమక్షంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు**

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఏప్రిల్ 12:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చర్ల పోలీస్ స్టేషన్ నందు నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం స్వార్ధ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకొని అభివృద్ధి నిరోధకులుగా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారని అన్నారు. చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. వారందరూ తిరిగి జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

**ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటు**

చర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లాకు జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగా సుకుమా జిల్లా డోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

గతంలో పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు రివార్డులు అందజేత ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన దళ సభ్యులు చర్ల మండలం ఎర్రంపాడు గ్రామానికి చెందిన మడివి కృష్ణ కు నాలుగు లక్షలు గుండాల మండలం అడవి రామవరం గ్రామానికి చెందిన పూనెం ఆదమయ్య కు లక్ష రూపాయలు మా జిల్లా పెంటపాడు గ్రామానికి చెందిన వెట్టి బీమా కు లక్ష రూపాయల చెక్కులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ సునీల్ కుమార్ 141 పెట్టాలి గాని అసిస్టెంట్ రాజకుమార్ చర్ల సిఐ రాజు వర్మ దుమ్ముగూడెం సిఐ అశోక్ మరియు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రమేష్ అశోక్ రెడ్డి ముత్యం రమేష్ ఎస్సైలు సూరి నర్సిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మసీదులు వద్ద నామ ప్రచారం..







**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట, బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్ధించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సారి కూడా మీరే రావాలి.. మీరే కావాలని, మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ్, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్,తౌశిఫ్, అప్షర్, బాబీ, మసీదు ఇమామ్ రెహ్మాన్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జార్జ్ ఆలోచనలతో విద్యార్థులు ముందుకెళ్లాలి






**- పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, గళం ఎత్తి ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై కొట్లడిన జార్జ్ రెడ్డిని విద్యార్థులు ఆదర్శంగా తీసువాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలో జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆకతాయిలు చేస్తున్న ముకదాడులపై తిరుగుబాటు చేసిన ధీరయోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. జార్జి రెడ్డి ఏ మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లు అరాచక పాలన చేసి దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు అమలు చెసే దుర్మార్గ స్థితి నెలకొంది అన్నారు. నేడు మరో దాఫా అధికారంలోకి రావడానికి చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలన్నారు. కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే విధంగా పాకిస్తాన్, చైనా బుచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులకు నేటి విద్యార్థి యువతరం చరమగీతం పాడాలన్నారు. దేశంలో విద్యారంగాన్ని ధ్వంసం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో శాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లో జపించేటువంటి దుర్మార్గ ఆలోచనలను అడ్డుకోవాలన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఆశ చూపెట్టి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగ లోకాన్ని మోసం చేసిన బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే బిజెపి మాత్రం వారి భావజాల వ్యాప్తి కోసం పాఠశాలలో కౌన్సిలర్లు, యూనివర్సిటీలలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో వారి భావజాలం కలిగిన వారిని సరైనా విధానాలు పాటించకుండా డైరెక్ట్ నియమకాలు చేయడం నిరుద్యోగులను మోసం చేయడమేమన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్యార్థి, యువత, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జార్జి రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక నాయకులు శ్రీను రమేష్ వైష్ణవి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం

# లింక్ కెనాల్ నేరుగా చేయాలి

**- గోపాల్ పేట వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేసి బ్యాకు వాటర్ పది కిలోమీటర్ల దూరంలో వైరా రిజర్వాయర్ కు మరలించే ప్రతిపాదన విరమించుకోవాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్) వైరా:** సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ కు రాష్ట్ర మంత్రులు మార్చి 13 వైరా రిజర్వాయర్ వద్ద శంకుస్థాపన చేశారు అని ఇప్పుడు అలా కాకుండా జూలూరుపాడు మండలం వినోబా నగర్ నుంచి ఏన్కూరు మండలం హిమామనగర్ పైనుంచి ఏన్కూరు రేపల్లె వాడ మధ్య నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ గోపాల్ పేట వద్ద లింక్ చేసి బ్యాకు వాటర్ వైరా రిజర్వాయర్ కు మరలించే ప్రతిపాదన అధికారులు చెబుతున్నారు అని అలాకాకుండా పాపకోల్లు రెవెన్యూ గుట్టుల దగ్గర నుంచి ఏన్కూరు మండలం రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా వైరా రిజర్వాయర్ కు నేరుగా సీతారామ ప్రాజెక్ట్ నీరు విడుదల చేసే అవకాశం ఉందని శంకుస్థాపన రోజు వైరా రిజర్వాయర్ అనుసంధానం సర్వే కి ఆదేశించారు అని రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా కొణిజర్ల మండలం, ఏన్కూరు మండలం లో కూడా సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించే అవకాశాలు ఉంటాయని అన్నారు, సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు వైరా రిజర్వాయర్ శాశ్వతంగా ఉపయోగపడే విధంగా నిర్మించాలి అని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి నర్సయ్య, పైడిపల్లి సాంబశివరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి,చిత్తారు నాగరాజు, కామినేని రవి, దేశభక్తిని నరిసింహారావు, మచ్చా కృష్ణమూర్తి, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశికి ఏడుగురు ఎమ్మెల్యేల సంపూర్ణ మద్దతు..

**- శ్రీధర్ బాబుకు సవాల్ గా మారిన ఎన్నిక**



**జ్యోతి నగర్ ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకి సానుకూల పవనాలు పార్టీలో లభిస్తున్నాయి. ప్రారంభంలో కొంత వ్యతిరేకత ఏర్పైనాప్పటికీ సరైన అభ్యర్థి లేకపోవడం వల్ల ఈసారి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబు తదితరులు గడ్డం వంశీకే టికెట్ కేటాయించారు. జిల్లాలోని మంత్రి శ్రీధర్ బాబు హూ ఈ ఎన్నిక సవాల్ గా మారింది. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. పెద్దపల్లి రామగుండం మంథని ధర్మపురి మంచిర్యాల చెన్నూరు బెల్లంపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలుపొందారు. మూడు నెలల పరిపాలన సాగిన అనంతరం పార్లమెంటు ఎన్నికలు రావడంతో కొత్త ప్రభుత్వానికి పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకోవడం మొదటి ప్రాధాన్యతగా మారింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు అభ్యర్థులను గెలిపించే బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన శ్రీధర్ బాబు పెద్దపల్లి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవడం సవాల్ గా మారింది. దీంతో ఆయన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని అసెంబ్లీ ఎమ్మెల్యే లందర్నీ సమావేశపరిచి గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే సన్నాహక సమావేశాల పేరుతో పెద్దపల్లి రామగుండం మంచిర్యాల బెల్లంపల్లిలో సమావేశాలు నిర్వహించారు ఈ సమావేశాలకు ప్రభుత్వ విప్పు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు విద్యాసాగర్ రావు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ విజయ రమణారావు వినోద్ వివేక్ హాజరై పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. గడ్డం వివేక్ కుమారుడైన వంశీ కోసం వివేక్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్వయపరుస్తూ ముందు పోతున్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రచార కార్యక్రమాలు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన తర్వాత ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడ్డ మాదిరిగానే కార్యకర్తలు నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయాలని సూచిస్తూ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను వివరిస్తున్నారు ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ గురించి చెప్తున్నారు. ప్రభుత్వం అన్ని గ్యారెంటీలను అమలు చేస్తుందని ఎలాంటి సందేహాలకు తావు లేదని వారు వివరిస్తున్నారు. అందరు ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేయడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తుతుంది.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 12 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ పరిధిలో గల శనివారం రోజున రంగంపల్లి



పెద్దపల్లి టౌన్ గుండమ్మకట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పెద్దపల్లి రంగంపల్లీ చందపల్లి నిట్టుర్ నిమ్మనపల్లి పెద్దబొంకుర్ పెద్దకల్వల లొ సమయము ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం సత్యనారాయణ తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా తల్లాడ మండల సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, గుడిపల్లి నారాయణ, దేవబత్తిని సీతారాములు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మన్



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 12 అక్షరం న్యూస్:** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన బత్తిని లక్ష్మన్ ను నియమించినట్లు జిల్లా అద్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నియామకపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ యాదవుల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్థానని తెలిపారు. యాదవ హక్కుల పరిరక్షణలో ముందుంటానని లక్ష్మన్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్12/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ మండలం శుక్రవారం నా సింధనూర్ గ్రామంలో శివరామకృష్ణ స్వామి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జెడ్పీటీసీ కాశపోగు రాజు,సింధనూర్ మాజీ సర్పంచ్ నరసింహ,కృష్ణ గౌడ్,శేఖర్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం 2024-2026 సంవత్సరానికి నూతన కమిటి ఎన్నిక..





**జ్యోతి నగర్ ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టీపీసీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మోగుసాల రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొరండ్ల జనార్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ లో జరిగిన సమావేశంలో 2024 26 2 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ముదిగంటి క్రిష్ణారెడ్డి, కోశాధికారిగా గుడిపాటి తిరుపతి రెడ్డి, అర్గనైజింగ్ కార్యదర్శిగా జన్నుపెల్లి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గాన్ని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మందల బక్కారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కోసన రాఘవ రెడ్డి, దొండపాటి మల్లారెడ్డి, కాంతాల శ్రీనివాస రెడ్డి(ఏ బి సి రెడ్డి), 2వ డివిజన్ కార్పోరేటర్ ఎన్ వి రమణా రెడ్డి, కొలాని వెంకట్ రెడ్డి, చల్లా సత్యనారాయణ రెడ్డి, తాజా మాజీ అధ్యక్షులు వడాల విజేందర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కూర మహేశ్వర్ రెడ్డి లు కలసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మాపై నమ్మకంతో మమ్ములను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు, ఇక్కడున్న రెడ్డి బంధువలందరినీ మమేకం చేసి మా వంతుగా మన బంధువుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలియజేశారు. ?

## మృతురాల్ల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 12 అక్షరం న్యూస్:** నర్సంపేట 19వ వార్డుకు చెందిన బండారి శైలజ నర్సంపేటకు చెందిన కనకం రమక్కా, అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ నెంబర్ మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, పట్టణ కిసాన్ సేల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, ముఖ్య నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, బాణాల శ్రీనివాస్, లాక్కార్స్ రమేష్, గీరగాని రమేష్, చింతల క్రాంతి, కిసరి నరేందర్, పెద్దపల్లి శ్రీనివాస్, బిట్ల మనోహర్? దేవండ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలిస్తే .. కేసీఆర్ ఎంపీలను అమ్ముకుంటడు..

- హరీష్‌రావుకు మాట్లాడే హక్కు లేదు
- నీలం మధును గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాస్వామ్యం గెలిచినట్లు
- నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో మంత్రి కొండా సురేఖ



**మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఏప్రిల్ 12(అక్షరం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ గెలిస్తే మాజీ సీఎం కేసీఆర్ ఆయన కూతురి కోసం ఎంపీలను, ఎమ్మెల్యే లను అమ్ముకుంటాడని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. సిద్దిపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హరీష్ రావు కాంగ్రెస్ పాలనపై ఇష్టారీతిన విరుచుకుపడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై మూడు నెలలే అయిందని, పథకాల అమలుపై సంబంధం లేకుండా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో మీరేం చేశారో? ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావుకు లేదని స్పష్టం చేశారు. మెదక్ ఎంపీ స్థానానికి ప్రత్యేకత ఉందని, ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సోనియా, రాహుల్ గాంధీలు సంతోషపడతారని అన్నారు. పట్టుదలతో పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుంటే, బీఆర్ఎస్ వారికి తగిన గుణపాఠం చెప్పిన వాళ్ళమవుతామని కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి సురేఖ సూచించారు.

**- లక్ష కోట్ల అప్పు చేసిన ఘనుడు కెసిఆర్: మైనంపల్లి హనుమంత్ రావు**

తొమ్మిదిన్నర ఏళ్లలో లక్ష కోట్లు అప్పు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దేనని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు. అసైన్డ్ భూములు, 55 వేల ఎకరాల భూమి స్వాహా, వక్ఫ్ భూములను కూడా కాజేసీ సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కు వెళ్లేందుకు సంవత్సరానికి 80 కోట్లు ఖర్చు చేసిన వ్యక్తి అన్నారు. డబ్బుతో రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. 500, వెయ్యి రూపాయలకు ఓట్లను కొంటున్నారు అన్నారు. పార్టీలు ప్రలోభాలకు లొంగి ఓట్లను అమ్ముకోవద్దని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో డబ్బులతోనే బిఆర్ఎస్ గెలిచిందని అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో 40వేల దొంగ ఓట్లను సృష్టించారని పేర్కొన్నారు. వాల దగ్గర దోచుకున్న డబ్బులతో అది చేస్తాం ఇది చేస్తామని మన ముందుకొస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలు నమ్మితే మరోసారి మోసపోతామన్నారు. నీలం మధు వార్డు మెంబర్ నుంచి పైస్థాయికి వచ్చిన వ్యక్తి కనుక కార్యకర్తల బాధ తెలుసన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**బారీ మెజారిటీ ఇస్తాం: ఇంచార్జ్ ఆవుల రాజీ రెడ్డి భవిష్యం**

రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వబోతున్నట్లు ఆయన చెప్పారు, ఇంత చిన్న వయసులో ఈ అవకాశం దక్కిన మధు గారిని అభినందించారు, బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకునికి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది కావున అందరూ మధుని భారీ మెజారిటీతో గెలిపించాలి అని అన్నారు.

**పూర్వ జన్మ సుకృతం: ఎంపీ అభ్యర్థి నీలం మధు**

మెదక్ గడ్డ నుంచి పోటీ చేసి ప్రధాని అయిన ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన పార్లమెంట్ స్థానం నుంచి తనకు పోటీ చేసే అవకాశం రావడం, తన పూర్వజన్మ సుకృతమని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఈ ప్రాంతానికి అనేక ఫ్యాక్టరీలను, కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించిందన్నారు. తనను గెలిపిస్తే మెదక్ ప్రాంతా అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజాసేవ చేస్తానని నీలం మధు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ , సంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, సుభాషిని , జిల్లా కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ మండల, కాంగ్రెస్ ఎంపీపీ, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రారంభం కానీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌పై ఎమ్మెల్యే దృష్టి





**జ్యోతి నగర్ ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 20 సంవత్సరాల క్రితం లక్ష్మీ నగర్ షాపింగ్ ఏరియాలో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ దృష్టి సారించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని షాపింగ్ కాంప్లెక్స్ ని శుక్రవారం సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకుల ప్రణాళిక లోపంతో నిర్లక్ష్యంతో కమీషన్లకు కక్కుర్తి పడి అస్తవ్యస్తంగా నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నేడు వ్యాపారస్తులకు ఎటువంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా వెలవెల బోతా ఉన్నది. వందల కోట్లతో ప్రజాధనంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ని వ్యాపారస్తులకు అనుగుణంగా తీర్చిదిద్ది గోదావరిఖని,రామగుండం ప్రాంత ప్రజలకు అలాగే వ్యాపారస్తులకు ఉపయోగకరంగా మారడానికి రామగుండం మున్సిపల్ నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మరియు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు సంబంధిత అధికారులతో షాపింగ్ కాంప్లెక్స్ ని పర్యవేక్షించిన మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకు వస్తామని అన్నారు. ఆయన వెంట మేయర్ అనిల్ కుమార్ మహంకాళి స్వామి మారెల్లి రాజిరెడ్డి పాత పెళ్లి ఎల్లయ్య బాల అంకుస్ గట్టు రమేష్ ముస్తఫా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బి టీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించండి

- రోడ్లెక్కి పూలతో పలు గ్రామాల్లో ప్రజల శాంతి యుత నిరసనలి



**వరంగల్ జిల్లా /నల్లబెల్లి మండలం/ ఏప్రిల్ 12 అక్షర న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో గత ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్లు మంజూరై పనులు ప్రారంభం కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తు పనులు ప్రారంభం కానీ ముచ్చి%శీ%పుల తండా, రంగాపురం, ముచ్చి%శీ%పుల, దస్తగిరిపల్లి, అర్షణపల్లి, నాగరాజు పల్లి, మామి%శీ%డ్ల వీరయ్యపల్లి, పంతులుపల్లి, చిన్నతండా గ్రామాల్లో పూలతో గ్రామస్తులు స్వచ్చందంగా శాంతియుత పద్దతిలో నిరసన వ్యక్తం చేశారు..ప్రస్తుత ఎమ్మెల్యే వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం తరపున ఈ ఎండా కాలంలోపే పనులు ప్రారంభం అయ్యేలా కాంట్రాక్టర్లు, అధికారుల పై ఒత్తిడి తీసుకు రావాలని గ్రామస్తులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు..లేదంటే ఎండా కాలం తర్వాత వర్షాకాలంలో పనులు చేయడం సాద్యం కాదని తద్వారా నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందని గుర్తు చేశారు..కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

# బస్తాకు అదనంగా రెండు కిలోల తూకం..

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ధ్వజం.



**శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 12(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలంలో ధాన్యం తూకంలో 40 కిలోల బస్తాకు అదనంగా రెండు కిలోల తూకం వేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ లు ఆరోపించారు.శుక్రవారం శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గద్దపాక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా అదనంగా కొనుగోలు కేంద్రంలో బస్తాకు రెండు కిలోల చొప్పున అదనంగా తూకం వేస్తున్నారని ఆరోపించారు.రైతులు అదనంగా తూకం వేయడాన్ని తన దృష్టికి తీసుకువస్తే హమాలీలను ప్రశ్నించడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. మండలంలోని తాడికల్, రాజరాజేశ్వర పారా బైల్డ్ మిల్లుకు కొనుగోలు కేంద్రం బస్తాకు 40 కిలోల 500 గ్రాముల చొప్పున తూకం వేసి పంపిస్తే మిల్లు యజమాని ధాన్యం దిగుమతి చేసుకోకుండా మిల్లు యజమాని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.శుక్రవారం గద్దపాక ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాకు 42 కిలోల చొప్పున తూకం వేసి ఆరు ట్రాక్టర్ల ధాన్యాన్ని రాజరాజేశ్వర మిల్లుకు తరలించారని సమ్మి రెడ్డి ఆరోపించారు.ధాన్యం తూకంలో మోసానికి పాల్పడుతున్న వ్యాపారితోపాటు,సహకార సంఘం పై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగా జైపాల్, దళిత మోర్చ మండల అధ్యక్షుడు కనకం సాగర్,నాయకులు రాసమల్ల శ్రీనివాస్,బొజ్జ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి దక్కిన గౌరవం.. వడ్డేపల్లి రామచందర్ ను సత్కరించిన టీబీజీకేఎస్



జ్యోతి నగర్ ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి బొగ్గు పరిశ్రమ ఉద్యోగి బిడ్డ వడ్డేపల్లి రామచందర్ కు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియామకం కావటం గని కార్మికులకు గర్వకారణమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీపీసీలో వడ్డేపల్లి రామచందర్ ను(టిబిజికేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు. బొగ్గు పరిశ్రమలో పనిచేసే దళితులకు రోస్టర్ విధానము, రిజర్వేషన్ పాలసీ సక్రమంగా అమలయ్యే విధంగా అధికారులను ఆదేశించాలని కోరారు. రామచందర్ తండ్రి స్వర్గీయ లింగయ్య గోదావరిఖని ఒకటవ గనిలో పని చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సాధారణ కార్మిక కుటుంబం నుండి జాతీయ నాయకుడిగా ఎదిగి నిలబడటం వడ్డేపల్లి రామచందర్ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అల్లం సతీష్ నియామకం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్) ఓదెల గ్రామానికి చెందిన అల్లం సతీష్ ను. పురగిరి క్షత్రియ పెరిక సంగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా యూత్ విభాగం తెలంగాణ రాష్ట్ర కమిటీ లో నియమించిన రాష్ట్ర యువజన అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి నియామక పత్రాన్ని అందించి అభినందించారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ నాకి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా యువజన విభాగం రాష్ట్ర కమిటీలో యువజన రాష్ట్ర ప్రకాష్ పెరిక కు కూడాచోటు కల్పించిన యువజన రాష్ట్ర అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్ అన్న కి , మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకి మరియు తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు మద్దే లింగన్న కి హృదయపూర్వక శుభాకాంక్షలు , నా ఎన్నికకు కృషి చేసిన దొంగరి మనోహర్ అన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు, అన్నారు ఇటీవల పెరిక కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషిచేసిన ముత్తినేని వీరయ్య కి నా ప్రత్యేక ధన్యవాదాలు. పెరిక సంఘం అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పెరిక సంఘంలో ఉండేటువంటి ప్రతి సమస్యను రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశకు తప్పకుండా కృషి చేస్తానని తెలియజేస్తూ . రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ మరొకసారి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు అన్నారు

## చర్ల పోలీస్ స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ ను ప్రారభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఎప్రిల్ 12:** మేము సైతం కార్యక్రమంలో భాగంగా చర్ల మండలంలోని వ్యాపారస్తులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు గాను చర్ల పోలీసు వారికి సుమారు గా తొమ్మిది లక్షల 50 వేల రూపాయలు అందజేయడం జరిగిందని సి ఐ రాజు వర్మ తెలిపారు. వాటితో మండలంలోని నేరాల నియంత్రణ కొరకు 54 కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో వాటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. కమాండ్ కంట్రోల్ ను శుక్రవారం నాడు ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగంగా తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర వహించిన మండల వ్యాపారస్తులకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట రాజకుమార్ సీఐ రాజు వర్మ దుమ్ముగూడెం సిఐ అశోక్ మరియు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రమేష్ అశోక్ రెడ్డి ముత్యం రమేష్ ఎస్సైలు సూరి నర్సిరెడ్డి ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు శ్రీ తారక రామ నామ మహా యంత్ర జప కోటి యజ్ఞం



**శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 12(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కేశవపట్నంలో శుక్రవారం శ్రీ రామ తారకనా మహామంత్రజపకోటి యజ్ఞం పరిపూర్ణ నందగిరి స్వామి పర్యవేక్షణలో యజ్ఞ ఋత్వికులు చక్రపాణి వెంకటాచార్యులు, బంగిమటం నాగరాజ్,చల్లూరి విష్ణుమూర్తి,రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరామతారక జప మంత్రంతో హెూమం,సకలదేవతల పూజ హెూమం,శ్రీరామ సహస్రనామార్చన, పూర్ణహుతి,మహాత్ముల ప్రవచనములు, మహాత్ములకు సన్మానం,ఋత్వికులకు దక్షిణ సమర్పణ,కలశ జలసంప్రోక్షణ,తిలక ధారణ శాంతి మంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసంగ నందగిరి,బ్రహ్మానందగిరి, అచ్యుతానందగిరి,అద్వైతానందగిరి జగదీశ్వర నందగిరి,చిదానందగిరి, సత్యానంద స్వామీజీలు, హనుమాన్ మండల వ్యవస్థాపక అధ్యక్షులు తణుకు ఓంకార్, పాలడ్గల బాపన్న,బ్రహ్మ శివరామకృష్ణ,శివ కేశవ భజన మండలి నిర్వాహకులు,భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609